RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
# పీపుల్స్ డైరీ
సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
సంపుటి : 18 సంచిక : 115
Vol : 18 Issue : 115
Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044
వరంగల్, మంగళవారం 30 జూన్ 2026
Warangal, Tuesday 30 June 2026
పేజీలు : 08 వెల రూ : 4-00
Pages : 08 Price : 4-00

WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
• హనుమకొండ • కరీంనగర్
• భూపాలపల్లి • పెద్దపల్లి/రామగుండం
• జనగామ • మహబూబాబాద్
• హైదరాబాద్ • నిజామాబాద్
Cell : 9493019044
9618509859

# పోటాపోటీ వ్యూహాలు



- వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే కసరత్తు
- తొలుత జీహెచ్ఎంసీపై పాగా వేయడంపై ఫోకస్
- హైదరాబాద్ విజయంతో హస్తం పతనానికి పునాది వేయాలని కేటీఆర్ ప్లాన్
- ముందునుంచే కేడర్‌లో కొత్త జోష్ నింపుతున్న కేటీఆర్
- తనదైన ఎత్తుగడలతో రేవంత్ సైతం దూకుడు



**పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో :** తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పోటా పోటీగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. రెండున్నారేళ్ల పాలన పూర్తయిన తరువాత రేవంత్ తన రూటు మార్చారు. వచ్చే ఎన్నికల కోసం మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ సైతం కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. త్వరలో కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధం అవుతున్నారు. ఈ సమయంలో కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్.. కేటీఆర్ ఇప్పుడు ఇద్దరూ గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా రంగంలోకి దిగారు. ఎస్ఐఆర్ పైనా ఫోకస్ చేసారు. పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ బై పోల్ తరువాత గ్రేటర్ పైన బీఆర్ఎస్ ఎలాగైనా పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. అటు 2023 ఎన్నికల్లో ఒక్క సీటు పార్టీకి రాకున్నా.. బైపోల్స్ లో రెండు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ గ్రేటర్ పరిధిలోని (మిగతా 2లో...)



# లాభాల బాట...

- టీజీఎస్ఆర్టీసీకి కాసుల వర్షం..
- నష్టాల గండం నుంచి లాభాల్లోకి...
- మహాలక్ష్మి పథకంతో మారిన రవాణా ముఖచిత్రం
- రికార్డు స్థాయిలో రూ.1,059 కోట్ల లాభాలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత పదేళ్లుగా నష్టాల్లో చిక్కుకుని కొట్టుమిట్టాడిన ఆర్టీసీ మునుపెన్నడూ లేని విధంగా భారీ లాభాల బాట పట్టింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీజీఎస్ఆర్టీసీ ఏకంగా రూ.1,059.2 కోట్ల వార్షిక మిగులును సాధించి.. చరిత్రలోనే అత్యధిక వార్షిక లాభాన్ని నమోదు చేసింది. ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరగడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సకాలంలో నిధుల రీయింబర్స్ మెంట్ చేయడం, సంస్థ తీసుకున్న ఖర్చుల నియంత్రణ చర్యలు ఈ చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదిక ప్రకారం.. టీజీఎస్ఆర్టీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) లోనూ ఇదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే రా బో యే ఏడాదికి (మిగతా 2లో...)

# అమర్‌నాథ్ యాత్రకు వేళాయే!



## జులై 3 నుంచి షురూ....

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : హిమాలయాల మంచు కొండల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ శైవ క్షేత్ర దర్శనానికి సమయం ఆసన్నమైంది. ఏటా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించుకునే ఈ యాత్ర జూలై 3వ తేదీన ప్రారంభం కానుంది. జమ్మూ కాశ్మీర్‌లో సుమారు 3,888 మీటర్ల ఎత్తు గల ప్రాంతంలో సహజ సిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఇప్పటికే సన్నాహాలు చేసుకుంటోన్నారు. దాదాపు నెలన్నర రోజుల పాటు సుదీర్ఘంగా సాగనున్న ఈ విశిష్ట ఆధ్యాత్మిక యాత్ర ఆగస్టు 9వ తేదీన రక్షా బంధన్ పండుగ పర్వదినంతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ బోర్డ్‌తో పాటు స్థానిక జమ్మూ కాశ్మీర్ యంత్రాంగం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనను పూర్తి చేసింది. ఈ సారి రికార్డు స్థాయిలో తరలిరావచ్చని భావిస్తున్న యాత్రికులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. యాత్ర సాఫీగా సాగేలా చూడడానికి వీలుగా గుహాల యానికి వెళ్లే రోడ్లను మరమ్మ తు చేశారు. దారిపొడవునా వైద్య సేవలు, పారిశుద్ధ్యం, అత్యవసర సహాయక చర్యలు తీసుకున్నారు. అత్యంత క్లిష్టమైన కొండ దారులలో ప్రయాణించాల్సి ఉన్నందున యాత్రికుల భద్రత కోసం భారీగా బలగాలను (మిగతా 2లో...)

# సర్వే షురూ...

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో తొలి అడుగు

### హైదరాబాద్-చెన్నై, బెంగళూరు కారిడార్ల సర్వే రూట్ మ్యాప్




**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్-చెన్నై, హైదరా బాద్-బెంగళూరు ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్ల ఎలైన్‌మెంట్ క్షేత్రస్థాయి సర్వేలు ప్రారంభమయ్యాయి. రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో సర్వే బృందాలు ఎరుపు-తెలుపు రంగులతో మార్కింగ్‌లు చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే మార్కింగ్‌లు పూర్తయ్యాయి. ఏరియల్ సర్వే అనంతరం రూట్‌ను ఖరారు చేసేందుకు ఈ పనులు జరుగుతుండగా.. సర్వే ముగిసిన తర్వాత స్టేషన్ల లొకేషన్లు మరియు భూసేకరణపై పూర్తి స్పష్టత రానుంది.

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్-చెన్నై, 'హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌ల ఎలైన్‌మెంట్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో కసరత్తు మట్నుదలైంది. నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ పర్యవేక్షణలో సర్వే బృందాలు రంగంలోకి దిగి రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లాల సరిహద్దుల్లో క్షేత్రస్థాయి పరిశీలనలు, మార్కింగ్‌లు వేగవంతం చేశాయి. గత పది రోజులుగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్, మహేశ్వరం, కందుకూరు, యాచారం మండలాల మీదుగా నల్గొండ జిల్లా నాంపల్లి మండలం వైపు సాగే హైదరాబాద్-చెన్నై కారిడార్‌కు, శంషాబాద్, షాబాద్ మండలాల మీదుగా సాగే హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌కు సంబంధించిన రూట్ సర్వేలు ముమ్మరంగా సాగుతున్నాయి.

సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పొలాలు, (మిగతా 2లో...)

# సలాం టాస్క్‌ఫోర్స్





- వరంగల్ నగరంలో ఆహార కల్తీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- నిద్రలో ఫుడ్ సేఫ్టీ అధికారులు... యాక్షన్‌లో టాస్క్‌ఫోర్స్...
- నాణ్యత పాటించని వారిపై ఫుడ్ సేఫ్టీ తనిఖీలు శూన్యం
- గుట్టుగా నడుస్తున్న కల్తీ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ దాడులు
- నామ మాత్రపు అనుమతులతో తయారీ కేంద్రాలు
- ఈగలు, దోమలు, బొద్దింకల నడుమ బేకరి ఫుడ్ సెంటర్లు
- కల్తీ పప్పులు, పిండి పదార్థాలు, నూనెలతో హోటళ్లు...
- పచ్చళ్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఐస్‌క్రీం అంతా కల్తీ మాయ
- దారుణంగా కారం, పసుపు, మసాలా తయారీ కేంద్రాలు
- కల్తీ కేంద్రాలపై కన్నెత్తి చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- టాస్క్ ఫోర్స్ దాడులు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రశంసలు

2వ పేజీలో..

- గ్రామసభ తీర్మానం బేఖాతర్
- గ్రామంలో ఏరులై పారుతున్న మద్యం
- హనుమకొండ ప్రజావాణిలో కలెక్టర్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు టీసీపీఐ వినతి
- బెల్ట్ షాపులు మూసివేయకపోతే పంచాయతీ ముట్టడిస్తాం

# తీర్మానాలు కాగితాలకే పరిమితమా?

## శాయంపేటలో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి...

**శాయంపేట, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (టీసీపీఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య డిమాం డ్ చేశారు. సోమవారం హనుమకొండలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు వరం గల్ డివిజన్ మద్యపాన నిషేధ, ఆప్కారి ఉప కమిషనర్ (డిప్యూటీ కమిషనర్) దత్తరాజ్ గౌడ్‌ను కలిసి ఆయన ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా సాంబ య్య మాట్లాడుతూ.. శాయంపేట మండల కేంద్రంలో (మిగతా 2వ పేజీలో...)



పీపుల్స్‌డైరీ
వరంగల్
మంగళవారం, 30 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 115


మొదటి పేజీ తరువాయి)

మూడు కార్పోరేషన్లు గెలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. గ్రేటర్ కేంద్రంగా కేటీఆర్ కొత్త వ్యూహాలతో దూసుకుపోతున్నారు. గ్రేటర్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ, నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ కేడర్‌లో కొత్త జోష్ నింపుతున్నారు. గ్రేటర్ పరిధిలోనే ఏకంగా 24 అసెంబ్లీ నియోజకవర్గాలు విస్తరించి ఉన్నాయి. దీనికి ఆనుకుని ఉన్న శివారు నియోజకవర్గాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య దాదాపు 35 కి చేరుకుంటుంది. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే ఈ ప్రాంతం.. ఈ సీట్లు చాలా కీలకం. దీంతో.. అటు సీఎం రేవంత్ – ఇటు కేటీఆర్ గ్రేటర్ లో పాగా వేయాలని భావిస్తున్నారు.

# పోటాపోటీ వ్యూహాలు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో మాత్రం బీఆర్ఎస్ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అదే ఊపును రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగించి, ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీని గనుక మట్టికరిపించగలి తే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకే అని బీఆర్ఎస్ గట్టిగా భావిస్తోంది. ఇక్కడ సాధించే విజయం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి గట్టి పునాది వేయవచ్చనేది కేటీఆర్ మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఇటు రేవంత్ సైతం గ్రేటర్ కేంద్రంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటు కేటీఆర్ హైదరాబాద్‌లోని దాదాపు అన్ని నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. కేవలం పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా, నేరుగా నియోజకవర్గాల వారీగా పర్యటిస్తూ స్థానిక లీడర్లతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ.. ఎన్నికల సమరానికి క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు గ్రేటర్ లో నువ్వా నేనా అన్నట్లు గా ఎన్నికల షెడ్యూల్ రాకముందే రాజకీయ పరిస్థితి నెలకొని ఉంది.





# తీర్మానాలు కాగితాలకే పరిమితమా?

మొదటి పేజీ తరువాయి)

లక్ష్మీనరసింహా స్వామి (షాప్ నెం. 36) పేరుతో నడుస్తున్న బ్రాండీ షాపు యాజమాన్యం ఎక్సైజ్ పాలసీ సమయపాలనను తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. ఉదయం 11 గంటలకే షాపు తెరిచి, రాత్రి 9 గంటలకే మూసివేస్తూ.. ఈ లోపే మండలంలోని వివిధ గ్రామాల్లోని బెల్ట్ షాపులకు విరివిగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఈ గ్రామాల్లోని బెల్ట్ షాపులలో మద్యం ప్రియుల నుండి ప్రతి క్వార్టర్ బాటిల్‌పై రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గల్లీ గల్లీకీ బెల్ట్ షాపులు.. రోడ్డున పడుతున్న కుటుంబాలు

గ్రామాల్లో గల్లీ గల్లీకీ బెల్ట్ షాపులు వెలియడం వల్ల యువత సమయం, అదుపు లేకుండా మత్తుకు బానిసలవుతున్నారని, తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోందని సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తమ పార్టీ తరపున పదేపదే పోరాటాలు చేయగా.. ఈ నెల 6వ తేదీన శాయంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారని గుర్తు చేశారు.




"ఒకవేళ బెల్ట్ షాపులు నడిపితే రూ.10,000 జరిమానా విధిస్తామని, పాత స్టాక్ ఉంటే 15 రోజుల్లోగా అమ్ముకుని షాపులు బంద్ చేసుకోవాలని పాలకవర్గం మీడియా ముఖంగా ప్రకటించింది. కానీ 15 రోజుల గడువు ముగిసినా గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. దీనికి కారణం శాయంపేట పాలకవర్గ వైఫల్యమా? లేక బెల్ట్ షాపుల నిర్వాహకుల ధైర్యమా? అనేది కలెక్టర్ గారు విచారణ జరిపించాలి." అని కోరారు.

తీర్మానం అమలు చేయకపోవడం దురదృష్టకరం
– వంగరి సాంబయ్య, టీసీపీఐ జిల్లా కార్యదర్శి

సాధారణంగా ఏ ఊరిలోనైనా గ్రామసభలో బెల్ట్ షాపుల బంద్‌పై తీర్మానం చేస్తే అక్కడి పాలకవర్గం ఖచ్చితంగా అమలు చేస్తుందని, కానీ శాయంపేటలో మాత్రం పాలకవర్గం ఎందుకు ఇలా ప్రవర్తిస్తుందో అర్థం కావడం లేదని సాంబయ్య విమర్శించారు. గ్రామం బాగుపడుతుందని మంచి వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజా తీర్పును అవహేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టి యువత బలికాకుండా చూడాలని కోరారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే.. తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఏకం చేసి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# సలాం టాస్క్ ఫోర్స్..



**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్**

వరంగల్ నగరంలో విచ్చలవిడి కల్తీ తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి. సామాన్య పేద ప్రజలను టార్గెట్ చేస్తూ గుర్తు పట్టలేనంత పగడ్బందీగా పచ్చళ్ళు, కారం పొడులు, పసుపు, మాల్ మసాలా, నూనెలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాలు పదుల సంఖ్యలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నాయి. కల్తీ ఆహార పదార్థాలు తీసుకుంటూ ప్రజలు అనారోగ్యాల పాలవుతూ ప్రాణాల పైకి తెచ్చుకుంటున్న విషయం సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చోద్యం చూస్తున్నారు. కేవలం టాస్క్ ఫోర్స్ అధికారులు మాత్రమే కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలపై పకడ్బందీ రెక్కీ నిర్వహించి దాడులు చేసి సీజ్ చేస్తుంటే అందుకు సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్టు కానవస్తుంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు విధుల్లో భాగంగా ప్రత్యేక దర్యాప్తు చేస్తూ కల్తీ వ్యాపార కేంద్రాల పై దాడులు నిర్వహిస్తుంటే, నియంత్రించాల్సిన ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ అధికారులు మాత్రం కనరకుండా పోతున్నారు. అడపా దడపా దాడులు నిర్వహించి చలానా విధించి చేతులు దులుపుకుంటున్నారు . మొన్నటికి మొన్న ఐస్ క్రీం,పచ్చళ్ళు, అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహించి డ్రమ్ముల్లో బూజు పట్టిన పచ్చళ్ళు కాలం చెల్లిన ఐస్ క్రీం పదార్థాలు, కంపు కొడుతున్న అల్లం వెల్లుల్లి తయారు కేంద్రాలపై దాడులు నిర్వహించి ఫుడ్ సేఫ్ట్ అధికారుల చేతుల్లో పెడితే క్రెడిట్ అంతా కూడా వారికి చెందినట్టు, ఫోటోలకు పోజులతో పై అధికారుల ప్రశంసలు పొందుతున్నారు. వరంగల్ నగరంలో వందల కొద్ది హోటల్ లు బేకరీలు బేకరి ఫుడ్ తయారీ కేంద్రాలు నాణ్యత పాటించకుండా నామ మాత్రపు అనుమతులతో కనీస శుభ్రత పాటించకుండా నిర్వహిస్తున్న వాటిపై దృష్టి సారించకుండా తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ కాన రాకుండా పోతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక ఈ వర్షాకాలంలో తిను హోటళ్లు, బేకరీల్లో ఈగల మోత తో ప్రజలు అనారోగ్యాల పాలవడం ఖాయమని డాక్టర్లు





చెబుతున్నారు . రేయింబవళ్ళు టాస్క్ ఫోర్స్ అధికారులు రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక తో కల్తీ ఆహార పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తున్న అధికారులకు సిబ్బందికి ఓరుగల్లు ప్రజానీకం సలాం కొడుతుంది.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసన

## 9వ రోజూ నల్ల బ్యాడ్జీలతో ఆందోళన

**గణపురం, జున్ 29 (పీపుల్స్ డైరీ) :** జెన్కో ఆధ్వర్యంలోని వైటీపీఎస్‌లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ), యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఏహెచ్‌పీ) విభాగాలను రూ.255 కోట్ల వ్యయంతో మూడేళ్లపాటు ప్రైవేటీకరణకు అప్పగించే టెండర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ టీజీపీఈ జేఏసీ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఆందోళనలు సోమవారం 9వ రోజుకు చేరుకున్నాయి. మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన ద్వారం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో కీలకమైన ఆపరేషన్ విభాగాలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, శాశ్వత ఉద్యోగులపై పనిభారం అసమానంగా పెరుగుతుందని, అనుభవజ్ఞులైన సిబ్బంది సేవలను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భద్రతా




ప్రమాణాలు సైతం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజారంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన తరుణంలో ప్రైవేటీకరణ చర్యలకు పాల్పడటం సంస్థ భవిష్యత్తుకు, కార్మికుల హక్కులకు విరుద్ధమని విమర్శించారు. ఇది కేవలం వైటీపీఎస్‌కే పరిమితమైన సమస్య కాదని, భవిష్యత్తులో విద్యుత్ రంగంలోని మరిన్ని విభాగాలను అవుట్‌సోర్సింగ్ లేదా ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరిచే ప్రయత్నాలకు ఇది నాంది కావచ్చని హెచ్చరించారు. యాజమాన్యం తమ డిమాండ్లను పట్టించుకోని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ,టీఎస్ ఈఏఈఏ,1104 యూనియన్, 327 యూనియన్,1535 యూనియన్, ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓసి ల అసోసియేషన్, డిప్లమా అసోసియేషన్ ల కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ వారోత్సవాలు

## జెండా ఆవిష్కరించిన చైర్మన్ దీకొండ వెంకన్న



కేసముద్రం జూన్ 29 (పీపుల్స్ డైరి ) కేసముద్రం మండలంలోని విలేజ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దీకొండ వెంకన్న జెండా ఆవిష్కరించి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఒక్కరు అందరి కోసం.. అందరు ఒక్కరు కోసం" అనే నినాదంతో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాల ప్రాముఖ్యతను మరియు రైతులు, కార్మికులకు అవి అందిస్తున్న సేవలను ప్రస్తావించారు. వారం రోజుల పాటు జరిగే ఈ సంఘం వారోత్సవాల లో ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పారదర్శకత వంటివి చర్చలు, అవగాహన సదస్సులు నిర్వహించుకుంటామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పిఎసిఎస్ సహకార బ్యాంకుల డి సి సిబి ఆధ్వర్యంలో గ్రామాల్లో సహకార జెండాలను ఆవిష్కరించి రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు మరియు తక్కువ వడ్డీకే రుణాల పంపిణీపై అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ ఐలయ్య, సురేష్, సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును హరించే బిజెపి కుట్రను ఖండించండి

- సర్ పేరుతో ఓట్ల తొలగింపును పార్టీ శ్రేణులు అడ్డుకోవాలి
- సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వెంకటేశ్వరరావు

**ఏన్కూర్ జూన్ 29 పీపుల్స్ డైరీ** ఓటు హక్కును హరించే బిజెపి కుట్రలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, సర్ పేరుతో జరుగుతున్న ఓట్ల తోలగింపును పార్టీ శ్రేణులు, ప్రజలు ఐక్యంగా అడ్డుకోవాలి సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్కుర్ మండలం తిమ్మరావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ లో నిర్వహించిన రాజకీయ శిక్షణా తరగతుల్లో మూడోవ రోజు ఉదయం "పార్టీ నిర్మాణం – పని పద్ధతులు" అంశంపై పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు సర్ అమలు జరిగిన రాష్ట్రాలలో భారీగా ఓట్లను తొలగించారని అన్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో లక్షలాది ఓట్లను తొలగించి బిజెపి కూటమి పార్టీలు లబ్ది పొందాయని ఆరోపించారు. బిజెపి అనుబంధ సంస్థగా ఎన్నికల కమిషన్ పనిచేస్తుందని అన్నారు. బీజేపీ వ్యతిరేకమైన మైనార్టీ, గిరిజన, దళిత క్రిస్టియన్ ఓట్లను తొలగించేందుకు చేపట్టిన సర్ ప్రక్రియ పట్ల బూతు లెవెల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. అర్హత కలిగిన ఓట్లను కాపాడుకోవడంలో బూతు లెవెల్ ఏజెంట్లే కీలకమని స్పష్టం చేశారు. ఏమ్యూనిషన్ పారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పార్టీ శ్రేణులు, బూతులు ఏజెంట్లు ప్రతి ఓటర్ కు ఫారాలు అందేలా కృషి చేయాలని కోరారు. సర్ ప్రక్రియలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు. బిజెపి సర్కార్ చేపట్టిన కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రాష్ట్రంలో అర్హులైన ఓటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

ప్రపంచ యుద్ధాల వల్ల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విభజిస్తూ పాలన చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాల అమలును అధ్యయనం చేసి అర్హులందరికీ న్యాయం జరిగే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ రాజకీయ శిక్షణా తరగతులకు సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేశ్ , జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, ఏన్కూరు, కొణిజర్ల, సింగరేణి, కామేపల్లి మండలాల కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపల్లి నరెంద్ర, అంబటి శ్రీనివాస రెడ్డి, పార్టీ నాయకులు ఏల్పుల రాములు, ఇటికల లెనిన్, కాలసాని సాయి, రేగళ్ళ తిరుమలరావు, షేక్ జానీ, కాత్రేల బిక్షం, భూక్యా లచ్చు, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# సర్వే షురూ...

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీ స్థలాలు, ఇతర వ్యూహాత్మక ప్రాంతాలలో ఎరుపు, తెలుపు రంగులతో ప్రత్యేక గుర్తులు వేస్తున్నారు. ఇప్పటికే యాచారం మండలంలోని కురుమిద్ద, మేడిపల్లి, మంకీస్‌గూడెం, తక్కళ్లపల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మంతన గౌరెల్లి గ్రామాల పరిధిలో మార్కింగ్‌ల ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ మార్కింగ్‌లు కారిడార్ ఎలైన్‌మెంట్, సర్వే పాయింట్లు, భవిష్యత్తులో అవసరమయ్యే భూసేకరణ పరిధిని గుర్తించేందుకు ఉపయోగపడతాయని అధికారులు వెల్లడించారు. ఈ హైస్పీడ్ రైలు కారిడార్‌లకు సంబంధించి ప్రాథమికంగా ఇప్పటికే ఏరియల్ సర్వేలను నిర్వహించారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో రూట్‌ను ఖరారు చేసేందుకు, సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని ముగించేందుకు అధికారులు వేగంగా పనులు జరుపుతున్నారు. ఈ గ్రౌండ్ సర్వే పూర్తిగా ముగిసిన తర్వాత తుది ఎలైన్‌మెంట్, ఎక్కడెక్కడ బుల్లెట్ రైలు స్టేషన్లు ఏర్పాటు చేయాలి ఎంత భూమి సేకరించాలి అనే పూర్తి వివరాలపై స్పష్టత రానుంది.

ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రయాణ సమయం కేవలం 2 నుంచి 3 గంటలకు తగ్గిపోనుంది. స్పీడ్ గంటకు 350 కిలోమీటర్లుగా ప్రతిపాదించిన ఈ కారిడార్లను పూర్తిగా ఎలివేటెడ్ మార్గాలుగా నిర్మించే అవకాశం ఉంది. ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ద్వారా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల ఆర్థిక, పారిశ్రామిక రంగాలు ఊహించని గ్రోత్ ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# అమర్‌నాథ్ యాత్రకు వేళాయె

(మొదటి పేజీ తరువాయి)

మోహరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ తక్షణమే స్పందించేందుకు వీలుగా విపత్తు నిర్వహణ బలగాలు, అత్యవసర వ్యవస్థలు మార్గమధ్యంలో నిరంతరం అందుబాటులో ఉంటాయి. భద్రత, ప్రయాణ మార్గాలు భక్తుల భద్రతే పరమావధిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. యాత్రా మార్గాలు, బేస్ క్యాంపుల వద్ద జవాన్లతో కట్టుదిట్టమైన నిఘా ఉంచారు. కీలక ప్రాంతాల్లో అధునాతన నిఘా వ్యవస్థలు, చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే తక్షణమే స్పందించేందుకు సహాయక శిబిరాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు అధికారులు వెల్లడించారు.

# లాభాల బాట...

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,118.8 కోట్ల మిగులు సంపాదనను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం ఖర్చులు రూ.8,520.6 కోట్లుగా ఉండవచ్చని అంచనా వేయగా.. రాబడి రూ.9,639.5 కోట్లకు చేరుకుంటుందని ప్రణాళికలు సిద్ధం చేసింది. గడచిన దశాబ్ద కాలంలో సంస్థ ఆదాయం స్థిరంగా పెరుగుతూ వచ్చింది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత 2014–15లో కేవలం రూ.3,294 కోట్లుగా ఉన్న టీజీఎస్‌ఆర్‌టీసీ ఆదాయం.. 2025–26 నాటికి రికార్డు స్థాయిలో రూ.9,374.18 కోట్లకు చేరటం సంస్థ సాధించిన ప్రగతికి నిదర్శనమని అధికారులు చెబుతున్నారు.

సంస్థ సాధించిన ఈ విజయంపై టీజీఎస్‌ఆర్‌టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పందిస్తూ.. డిసెంబర్ 2023లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం సంస్థ పునరుజ్జీవనానికి ఎంతగానో దోహదపడిందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య ఊహించని విధంగా పెరిగిందని చెప్పారు. గతంలో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో కేవలం 67 శాతంగా ఉండేదని.. అది కాస్తా ఇప్పుడు ఏకంగా 98 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు.

దీనికితోడు ప్రయాణికుల ఛార్జీలలో చేసిన కొన్ని వ్యూహాత్మక సవరణలు కూడా సంస్థ ఆదాయాన్ని పెంచాయని ఎండీ తెలిపారు. టోల్ ఛార్జీలు, సేఫ్టీ సెస్, రౌండ్-అప్ ఛార్జీల సవరణ ద్వారా అదనపు రాబడి సమకూరినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రయాణికుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉన్నందున.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ టీజీఎస్‌ఆర్‌టీసీ తన లాభాల పరంపరను విజయవంతంగా కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరంతర నష్టాలతో ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన ఆర్టీసీ.. ఇప్పుడు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

**గణపురం,జూన్ 29 (పీపుల్స్ డైరీ):** గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఆకుల సునంద రవి దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తి చేసి సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునంద రవి దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించారని మొదటి విడతలో గ్రామంలో 35 ఇండ్లను మంజూరు చేశామని, అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహవసతి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. లబ్ధిదారులు ఆకుల సునంద రవి దంపతులు మాట్లాడుతూ ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం తమకు గృహవసతి కల్పించి సొంత ఇంటి కలను నెరవేర్చిందని సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజరి రాజేందర్, వార్డు సభ్యులు మేద దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తుడుం దెబ్బ ఉద్యమ నాయకుడు పూనెం రామనాథం మృతికి నివాళి

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు నియోజకవర్గంలో తుడుం దెబ్బ ఉద్యమం నిర్వహించిన పలు ప్రత్యక్ష ప్రజా పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్న సీనియర్ ఆదివాసీ ఉద్యమ నాయకుడు, ఇల్లందు మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన పూనెం రామనాథం అకాల మరణం చెందడం పట్ల తుడుం దెబ్బ ఉద్యమ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోడు భూముల సమస్య, పాఠశాలలు, మంచినీటి సౌకర్యం, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పన కోసం ఆయన ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆదివాసీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. పూనెం రామనాథం అకాల మరణం ఆదివాసీ హక్కుల పోరాట సమితికి, తుడుం దెబ్బ ఉద్యమానికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అమరుడు పూనెం రామనాథంకు తుడుం దెబ్బ ఉద్యమం వినమ్ర నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నాయకులు సూర్ణపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎట్టి హరికృష్ణ, మాజీ ఎంపిటిసి పుణ్యం సురేందర్, వద్ల శ్రీను వట్టం రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, రాష్ట్ర కార్యదర్శి గొగ్గల కోటయ్య తదితరులు పాల్గొన్నారు



# చిన్నారుల చక్కని భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ

- నిండు జీవితానికి రెండు చుక్కలు-
- రెండు చుక్కలు బిడ్డల అంగ వైకల్యానికి చెక్



**ఏటూరు నాగారం జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ఆదివారం మండల కేంద్రంలో లో పల్స్ పోలియో కార్యక్రమం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్నత వైద్యాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల బాధ్యతగా తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధపడవలసి వస్తుందని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలే తప్ప నిర్లక్ష్యం చేరదని తల్లిదండ్రులను కోరారు మీ గ్రామాలలో, పట్టణాలలో గ్రామపంచాయతీలలో, పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారని తెలిసిన వెంటనే చిన్న పిల్లల తల్లిదండ్రులు పోలియో చుక్కలను వేయించుకోవాలని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు అన్నారు. మన పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎండి ఖలీల్ ఖాన్, రహిమాన్,ఏఎన్ఎం ఆశా వర్కర్ గొట్టె నాగమణి అంగన్వాడి టీచర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండలంలో సర్పంచ్ ల ఫోరం కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా పీరీల స్వప్న, ఏకగ్రీవంగా నియామకం

సోమవారం ఈరోజునా కన్నాయిగూడెం మండలంలోని రైతు వేదికలో ఈరోజు మండల సర్పంచ్ లందరు కలిసి సర్పంచ్ ఫోరం కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 1.అధ్యక్షులుగా, పీరీల స్వప్న 2.ఉపాధ్యక్షులుగా, తిప్పనపల్లి లక్ష్మయ్య 3.ప్రధాన కార్యదర్శి, అంబాలా సౌజన్య 4.వర్కింగ్ ప్రెసిడెంట్, పీరీల సురేష్ 5.కోశాధికారిగా అల్లెం అనిత 6.కార్యవర్గ సభ్యులు ఎ. జాడి రాంబాబు, బి.చింత చంద్రయ్య, సి. కోరం నర్సయ్య డి. పోడెం నర్సింగ రావు, ఈ. అగ్గు రోజా, కుర్సం రమాదేవి కన్నాయిగూడెం మండల సర్పంచ్ లు అందరు కలిసి ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే తుదిసారి జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కన్నాయిగూడెం మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో గాను తన వంతు ప్రత్యేక పాత్ర పోషించి 10 గ్రామ పంచాయతిల్లో పదిమంది కాంగ్రెస్ అభ్యర్థుల సర్పంచ్ లను వన్ సైడ్ వార్ లాగా గెలిపించి మంత్రి వర్యులు సీతక్కకీ గిఫ్టుగా ఇచ్చిన మాట నిలపెట్టుకొని మండలంలోనే కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంలో నిలపెట్టిన కన్నాయి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, గారికీ మండల సర్పంచ్ లందరు శాలువతో సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ



కార్యక్రమం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోట నాగేష్, బీసీ జేఏసీ మండల అధ్యక్షులు ముదురుకోళ్ల బిక్షపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ కార్యాలయానికి నిధులు మంజూరు

## దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**ఇల్లంతకుంట జూన్29 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇల్లంతకుంట మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఇల్లంతకుంట మండలం 2016లో ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ సొంత భవనం లేదని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన కళ్యాణమండపం ఎమ్మార్వో ఆఫీస్ గా కొనసాగించడం జరుగుతుంది.పోలీస్ స్టేషన్ తిరుమల తిరుపతి దేవస్థానం గెస్ట్ హౌస్ లో కొనసాగించడం జరుగుతుందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో అన్నారు.ఊకదంపుడు ముచ్చట్లు చెప్పే కౌశిక్ రెడ్డి మాటలు తప్ప చేతల్లో కనబడదు అన్నారు.హుజరాబాద్



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు చొరవ తీసుకొని నూతన తాసిల్దార్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకుగాను దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండల 18 గ్రామాల ప్రజల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. పది ఆర్టీవో ఆఫీస్ లు 107 నూతన తాసిల్దార్ భవనాలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ఐటీ మరియు శాసనసభ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్,కాంగ్రెస్ నాయకులు మారపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

- సింగరేణి అధికారుల దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర ..

**భూపాలపల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ :** సింగరేణి చరిత్రలో తొలిసారిగా సింగరేణి అధికారులు కూడా నిరసనలకు దిగడం ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో అర్థం అవుతోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, అన్నారు. భూపాలపల్లి జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సింగరేణి అధికారులకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పే అప్గ్రేడేషన్ పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి ) తో పాటు ఇతర న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేస్తున్నప్పటికీ, వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం విచా రకరమన్నారు. సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చక ముందే సంబంధిత అధికారులు, ప్రభుత్వాలు చొరవ చూపి అధికారులతో చర్చలు జరిపి సత్వర పరిష్కారం చూపాలని కోరారు.ఈ విషయంలో కేంద్ర బొగ్గు శాఖ




సహాయ మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని సింగరేణి అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# భువనగిరి సమరభేరికి మంత్రి పొన్నంను ఆహ్వానించిన టీఆర్పీ నాయకులు

- రాజ్యాధికార సాధనే లక్ష్యం, భువనగిరి సమరభేరికి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికారమే ధ్యేయం..
- ఉచితాలు కాదు, రాజ్యాధికార సాధనే మా లక్ష్యం...
- టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

**కరీంనగర్ జూన్ 29 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని చుగురుమామిడి మండలం కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి, తీన్మార్ మల్లన్న నాయకత్వంలో జులై 05న భువనగిరిలో నిర్వహించబడే రాజ్యాధికార సమరభేరి మహాసభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు బహుజన వర్గాలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ అధికారం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉద్యమిస్తోందని తెలిపారు. బీసీల అభివృద్ధి కేవలం సంక్షేమ పథకాలతో



కాకుండా, రాజకీయ రాజ్యాధికారం ద్వారానే సాధ్యమవు తుందని పేర్కొన్నారు. అందుకే భువనగిరిలో నిర్వహిం చనున్న సమరభేరి సభ బహుజన వర్గాల రాజకీయ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవనుందని అన్నారు. బీసీలు అంటే ఉచితాలకు వర్తించే వారు కాదని, బీసీలకు వాటా, ఆత్మగౌరవం, అధికారం దక్కేదాక పోరాటం చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి ఇశ్రత్ శావాలి, మండల అధ్యక్షులు బుర్ర అశోక్, శివరాత్రి మోహన్, నాయకులు కోరె గంగా, ఉప్పులేటి రాణి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో శాఖల వారీగా మొక్కలు నాటాలి

**భూపాలపల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ :** వన మహోత్సవంలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వన మహోత్సవంపై అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లాలో నిర్వహించనున్న వన మహోత్సవంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు.ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25.269 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, వివరాలను అటవీశాఖ పోర్టల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు వీలుగా మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల వారీగా ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, జెన్కో, ఏఎంఆర్ సంస్థలు కూడా ఈ వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై మొక్కలు నాటాలని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విత్తనం పండగ నిర్వహించిన పూసుర్ ఆదివాసీలు



**ఏటూరు నాగారం జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** పూసూర్ లో విత్తనం పండగను ఘనం గా నిర్వహించిన ప్రజలు వాజేడు మండలంలోని పూసుర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ దబ్బకట్ల సుమన్ ఆధ్వర్యంలో విత్తనాల పండగను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజన బహుజన ప్రజలు ఆదివాసీ సాంప్రదాయ పద్దతిలో భాగంగా గ్రామంలోని ప్రజలు ప్రతి సంవత్సరం తొలకరి చినుకులు(వర్షం)రాగానే విత్తనాల పండగ చేసిన అనంతరమే గ్రామంలోని ప్రజలు వారివారి వ్యవసాయ భూమిలో విత్తనాలు విత్తుకోవాలి అనేది అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామ పెద్దలు విత్తనాల పండగను నిర్వహించుకోవటం జరిగింది. ఈయొక్క విత్తనాల పండగ నిర్వహణను పరిశీలించుటకు హైదరాబాద్ గీతం యూనివర్సిటీ నుండి మైథిలి అనే పరిశోధకులు ఆదివాసీ పండగలు సంస్కృతి సాంప్రదాయాల పై పరిశోధన చేస్తున్న మైథిలి ముఖ్యఅతిథిగా రావాటం జరిగింది ఈయొక్క విత్తనాల పండగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లబోయిన లింగయ్య, కొప్పుల ఎల్లరయ్య, వాసం పెంటయ్య, తొలెం ముత్తయ్య(పటేల్), జాడి మల్లయ్య, జనగం కేశవరావు, యాలం నాగేందర్, వాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకులు పట్టించుకోవడం లేదు ఆదుకోండి సార్



**ఏటూరు నాగారం జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** నడవలేని పరిస్థితిలో ఉన్నాం ముగ్గురు కొడుకులు తమను పట్టించుకోక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామంటూ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు వృద్ధులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన వారికి సమయం లేకపోవడంతో కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడానికి కార్యాలయం చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రానికి చెందిన బత్తిని ఐలయ్య, సమ్మక్క కు ముగ్గురు కుమారులు ఉండగా వారిలో ఇద్దరికీ వివాహం చేసి అయిలయ్యకు గల నాలుగు ఎకరాల పొలంలో ఒక్కొక్కరికి ఎకరం పంపిణీ చేసి 30 గుంటల పొలాన్ని వృద్ధులు ఉంచుకోగా పెద్ద కుమారుడు ఐలు కోమురు గత కొద్ది సంవత్సరాలుగా తమ భూమిలో సాగు చేసుకుంటూ ఇబ్బందికి గురి చేస్తున్నాడని కన్నీటి పర్వతమయ్యారు. తమ కుమారులు తమను పట్టించు కోవడంలేదని అధికారులు తమ భూమి తమకే దక్కే విధంగా చూడాలని వారు వేడుకుంటున్నారు.

# శివుడి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూన్ 29 పీపుల్స్ డైరీ :** అన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో వర్షాకాలం దృశ్య సరైన సమయంలో సరైన వర్షాలు కురవడం లేదని నిర్వహించిన ఆ పరమశివుడి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని సరైన సమయానికి అవసరమైన వర్షాలు కురవడం లేదని బొమ్మల గుడి శివాలయంలో అన్నపూర్ణ సేవాసమితి మరియు రెండు సేవాసమితి వారి మనకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకునే ఆ పరమశివుడికే అని తెలుపుతూ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో శివ పరాయణం భక్తులు భజనలతో ఆ పరమశివుడి అభిషేకం చేయడం జరిగిందని ఆ పరమశివుడి దయతో జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రజలు, యావత్ తెలంగాణ ప్రజలు అందరూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, లెంకలపల్లి శరత్,యాంసాని సురేష్, రవీందర్ రెడ్డి, రఘు, చంద్రమౌళి శ్రీనివాస్, రాజన్న, శివశంకర్,అన్నపూర్ణ సేవాసమితి వారు, మరో రెండు సేవాసమితి వారు ఆలయ అర్చకులు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు శస్త్రచికిత్స

## వీధి కుక్కల సంఖ్య నియంత్రణకు చర్యలు..



**భూపాలపల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి పట్టణంలో వీధి కుక్కల సంఖ్య నియంత్రణకు మరియు ప్రజల భద్రత దృష్ట్యా యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏ బి సి) కేంద్రంలో కుక్కల శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వీధి కుక్కల పెరుగుదలను నియంత్రించడం, రేబీస్ వంటి వ్యాధులను నివారించడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో కుక్కలను పట్టుకొని ఎబిసి కేంద్రానికి తరలించి, అక్కడ వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సలు నిర్వహించి, అనంతరం వాటిని తిరిగి అదే ప్రాంతాల్లో విడుదల చేస్తామని తెలిపారు. వీధి కుక్కలను పట్టుకునే సమయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఎవరైనా వీధి కుక్కల సమస్యలపై సమాచారం ఇవ్వదలచిన పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## స్మశాన వాటిక ఆక్రమణపై ఫిర్యాదు చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత డిమాండ్




**మేడ్చల్, జూన్ 29(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ డివిజన్‌లోని ముకుంద్ సినిమా థియేటర్ వెనుక, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 1117 సర్వే నంబర్ పరిధిలోని స్మశాన వాటికను ఆక్రమించి జేసీబీతో చదును చేశారని ఆరోపిస్తూ బీజేపీ సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ సోమవారం మేడ్చల్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ ప్రజావాణి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1117 సర్వే నంబర్ లేఔట్‌లో ఉన్న స్మశాన వాటికను కొందరు కాంగ్రెస్ నాయకులు ఆక్రమించారని ఆరోపించారు. స్మశాన వాటిక పక్కనున్న ప్లాట్ల నంబర్లతో బై నంబర్లు కేటాయించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని తెలిపారు.రిజిస్ట్రేషన్ అనంతరం స్మశాన వాటిక హద్దులను తొలగించి, ప్లాట్ల హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. వెంటనే GHMC అధికారులు స్మశాన వాటిక అసలు హద్దులను పునరుద్ధరించి, జరిగిన రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి అవసరమైతే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుతో పాటు సంబంధిత లేఔట్ జిరాక్స్ ప్రతులు, ఫోటోలను అధికారులకు సమర్పించినట్లు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ వ్యవహారంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఓటర్ లిస్టు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన నర్సింహా యాదవ్



**మేడ్చల్, జూన్ 29(పీపుల్స్ డైరీ):-** గుండ్లపోచంపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని సూచించారు. ఫారమ్‌ను సక్రమంగా సమర్పించిన వారి పేర్లు మాత్రమే తుది ఓటరు జాబితాలో కొనసాగుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను బాధ్యతగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందేలా చూడాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండా భాను చందర్, కావలి భాస్కర్, బండారి వెంకట్, షబ్బీర్, కేసరి భాను చందర్, బాలకృష్ణ, బీఎల్ఓలు శశిధర్ రెడ్డి, విజయ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం రూపీరెడ్డిపల్లి లో 'కప్ప తల్లి' ఆట



**రేగొండ జూన్ 29 పీపుల్స్ డైరీ :** వానా కాలం ప్రారంభమై 20 రోజులు గడిచినా చినుకు రాక నేల చిత్తడిగాక రైతులు దిగాలుగా చూస్తున్నారు. కార్తులు మారుతున్న నెలలు మారుతున్న వర్షం చుక్కలేక రైతన్న దిగాలుగా చూస్తున్నాడు.ఈ సంవత్సరం వర్షాలు కురవక పోతే కరవు సంభవిస్తుందని తలచిన రూపీరెడ్డి పల్లె మహిళలు కప్పతల్లి ఆట ఆడారు. మహిళలు భూ దేవితో తో సమానమని అంటారు వారి మొరను ఆలకిస్తాడనీ తలచిన గ్రామస్తులు కప్పతల్లి ఆట ఆడిద్దామనుకున్నారో ఏమో వారి ఆటతో గ్రామస్తులు ముచ్చటపడ్డారు. సోమవారం ఉదయమే వర్షం రావాలని రోకలి బండకి కప్పను కట్టి పసుపు, కుంకుమ పెట్టి వరుణుడికి మొక్కులు చెల్లించుకుని ఇంటింటా తిప్పారు. ప్రత్యేకంగా పూజించిన కప్పతల్లిపై, బిందెలతో నీల్లను పోస్తూ గ్రామస్తులు వరుణుడి కరుణ కోసం మొక్కుకున్నారు.. వర్షాలు కురవాలి పంటలు పండాలి అంటూ గ్రామంలో హనుమాన్ దేవాలయం భూలాక్ష్మి,పోచమ్మ విగ్రహాలకు బిందెలతో నీళ్ళు పోసి బతుకమ్మ , కప్పతల్లి పాటలు పాడి వేడుకున్నారు..

## వికలాంగులకు ఉచిత ఆటో ప్రయాణం




**మేడ్చల్, జూన్ 29(పీపుల్స్ డైరీ):** సామాజిక బాధ్యతతో ఐఎన్టీయూసీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు ఎర్ర విజయరావు వినూత్న సేవకు శ్రీకారం చుట్టారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వికలాంగులకు తన ఆటోలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎర్ర విజయరావు మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితులు బాగాలేక ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్న వికలాంగులు ఎవరైనా తన ఆటోలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే అవసరమైన వారికి ఎంతో ఊరట లభిస్తుందని ఆయన అన్నారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్థానికులు, సామాజిక సేవకులు అభినందిస్తూ, ఇతరులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరుతున్నారు.

# ఘనంగా కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి 40వ వర్ధంతి వేడుకలు




**భీమదేవరపల్లి జూన్ 29, (పీపుల్స్ డైరీ ) :** ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి,మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ ఆవరణలో, సోమవారం నాడు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి 40వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు.సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో ఈ కార్యక్రమం జరిగింది.ముందుగా సంఘ సీనియర్ సభ్యులైన వంగర గ్రామానికి చెందిన శ్రీ రఘునాయకుల బాల్ రెడ్డి,ముల్నూర్ గ్రామానికి చెందిన శ్రీ దొంగల అయిలయ్యలు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సభలో ఉన్నవారంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ:"గత 70 సంవత్సరా లుగా ముల్కనూర్ సహకార సంఘం సాధించిన ప్రగతికి కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి వేసిన బలమైన పునాదులే కారణమన్నారు . వారి ఆశయాల బాటలోనే నేడు సంఘం ఆధునిక సేవలను అందిస్తూ సభ్యులకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తోందన్నారు . మన సంఘం యొక్క అభివృద్ధి, పారదర్శకత, వినూత్న సేవలను పరిశీలించేం దుకు వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు సైతం ములుకనూర్ ను సందర్శించడం మనకు దక్కిన విశిష్ట గుర్తింపన్నారు." భీమదేవరపల్లి మండలంలో అత్యధిక సంఖ్యలో బహిరంగ బావులు ఏర్పడటానికి సహకార సంఘం ప్రారంభ దశ నుంచే రైతులకు అందించిన వ్యవసాయ రుణాలే ప్రధాన కారణమని, వాటి ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడిందని ఆయన వివరించారు. సహకార భావనను పరిరక్షించడం ప్రతి సభ్యుని బాధ్యత అని, సంఘ శ్రేయస్సుకు అందరూ ఐకమత్యంతో కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ శ్రీ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ గజ్జి వీరయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ ఈర్ల మూగయ్య, శ్రీ కంది రవిందర్ రెడ్డి, శ్రీ అంబాల రాములు, శ్రీమతి బేల కనుకమ్మ, శ్రీ చెవ్వాల్ల బుచ్చయ్య, శ్రీ గుగ్లోతు బాషు, శ్రీ బొల్లపెల్లి వీరా రెడ్డి, శ్రీ మండ శ్రీనివాస్, శ్రీ కర్రె మహేందర్, శ్రీ బొల్లంపెల్లి కుమారస్వామి, శ్రీ గనెబోయిన శ్రీనివాస్, శ్రీ గుర్రాల భాస్కర్ రెడ్డి, శ్రీమతి కాశిరెడ్డి వసంత,సంఘ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన జిల్లాగా మార్చడమే అందరి లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**భూపాలపల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ :** జిల్లాను మాదకద్రవ్యాల రహిత భూపాలపల్లిగా మార్చడమే అందరి లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నషా ముక్త్ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటైతే వారి ఉజ్వలమైన జీవితాలు పూర్తిగా నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో విరివిగా పాల్గొనాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పకడ్బందీగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.శాసన సభ్యులు గండ్ర సత్యనారా యణ రావు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడిచి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లైతే పోలీసు, ఎక్సైజ్ శాఖలకు సమాచారం ఇవ్వాలని, అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యత పాటించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసేం దుకు డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. గంజాయి, గుట్కా డ్రగ్స్ నిషేధంపై ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి మాదక ద్రవ్యాలు రవాణా జరుగకుండా లాటిష్ఠ నియంత్రణ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు విక్రయించే ద్రోహులను తరిమి కొట్టాలని అన్నారు. వ్యాపారులు డ్రగ్స్ వంటి మహమ్మారులను విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఐడిఓసి కార్యాలయం



లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఎసైజ్ ఈ ఎస్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, మహాదేవపూర్ సీడీపీఓ ఆర్ రాధిక, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ రాజ సమ్మయ్య, ఎస్సై రబ్బాని, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

- జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి
- కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్




**భూపాలపల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ:** సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు డిమాండ్స్ డే సందర్భంగా నిర్వహించే ధర్నాను కార్మిక సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాతీయ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పసునూటి రాజేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె నరేష్ నేత, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ దుద్దేల సాయిలు, హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ సెక్రటరీ జూపల్లి మల్లేష్ లు పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ.. కార్మికుల అనేక సమస్యలపై ప్రభుత్వానికి యాజమాన్యానికి అనేకసార్లు కార్మిక సంఘాలు విన్నవించిన సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు. మెడికల్ బోర్డు, కార్మికుల సొంతింటి పథకం పెరిక్స్ పై ఇన్కంటాక్స్ రద్దు, అనేక అపరిష్కృత సమస్యలపై అనేకసార్లు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక జాతీయ సంఘాల నేతలు జులై 1న సింగరేణి హెడ్ ఆఫీస్, కొత్తగూడెంలో పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమంకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం అన్ని మైనస్ పై గేట్ మీటింగ్ లు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని,1న జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 12వ వెజ్ బోర్డు కమిటీ వేయకుండా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే 12వ బోర్డు కమిటీని వేసి బోర్డును అమలు చేయాలని సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, హెచ్ ఎం ఎస్, సి ఐ టి యు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్, జూన్ 29(పీపుల్స్ డైరీ):-** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్--మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై నమ్మకంతో ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి ప్రభుత్వ అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్ఓ మాలతితో కలిసి అదనపు కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 95 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో సమావేశమై ప్రజావాణిలో అందిన వినతుల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు సమయం, ధనం వెచ్చించి తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో ప్రజావాణికి వస్తారని అన్నారు. అందువల్ల ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా, వివరంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు



**మేడ్చల్ కీసర, జూన్ 29 (పీపుల్స్ డైరీ):-** కీసరగుట్టలోని శ్రీ భవానీ శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో పల్లకి సేవ ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ స్వామివారిని అలంకరించిన పల్లకిలో ఆలయ ప్రాంగణం నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ పల్లకి సేవలో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని "హర హర మహాదేవ", "ఓం నమః శివాయ" నామస్మరణలతో భక్తి పారవశ్యంలో ఊరేగింపును కొనసాగించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కీసరగుట్టలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది

# ఆరోగ్యమే మహాభాగ్యం...ఒకే వేదికపై సమగ్ర ఉచిత వైద్య సేవలు

- విరాట్ నగర్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన.



**మేడ్చల్ ,జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలంలోని జమ్మిగడ్డ శ్రీ విరాట్ నగర్ లో సమాజంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో శ్రీ విరాట్ నగర్ కాలనీలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఆదివారం నిర్వహించిన సమగ్ర ఉచిత వైద్య శిబిరం విజయవ ంతంగా జరిగింది. పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, నవోదయ సంక్షేమ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని కాలనీ అధ్యక్షుడు నెమలి మహేష్ ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగిన ఈ ఆరోగ్య శిబిరానికి కాలనీ ప్రజలు విశేషంగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉ ంచుకొని ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం విశేషం. అలాగే హోమియోపతి వైద్యులు, ఫిజియోథెరపీ నిపుణులు రోగులను పరీక్షించి వారి ఆరోగ్య సమ స్యలకు తగిన సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి యువత మంచి స్పందన చూపించింది. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే గొప్ప సేవలో భాగస్వా ములు కావాలని వైద్యులు, నిర్వాహకులు అవగాహన కల్పించగా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ వైద్య శిబిరం ద్వారా చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువతతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాలు పొందారు. సాధారణ ప్రజలకు ఉచితంగా బహుళ వైద్య సేవలను ఒకే వేదికపై అందించడం పట్ల స్థానికులు నిర్వాహకులను అభినందించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగప డతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చనే సందేశాన్ని ఈ శిబిరం ద్వారా అందించారు. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని కాలనీ అధ్యక్షుడు నెమలి మహేష్ ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగిన ఈ ఆరోగ్య శిబిరానికి కాలనీ ప్రజలు విశేషంగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం విశేషం. అలాగే హోమియోపతి వైద్యులు, ఫిజియోథెరపీ నిపుణులు రోగులను పరీక్షించి వారి ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి యువత మంచి స్పందన చూపించింది. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే గొప్ప సేవలో భాగస్వాములు కావాలని వైద్యులు, నిర్వాహకులు అవగాహన కల్పించగా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ వైద్య శిబిరం ద్వారా చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువతతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాలు పొందారు. సాధారణ ప్రజలకు ఉచితంగా బహుళ వైద్య సేవలను ఒకే వేదికపై అందించడం పట్ల స్థానికులు నిర్వాహకులను అభినందించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగప డతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్ర మాలను నిర్వహించి ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చనే సందేశాన్ని ఈ శిబిరం ద్వారా అందించారు.

# బడిలో విద్యార్థులకు ఏనాడు పాఠం చెప్పరూ కానీ...

## పాఠశాలల తనిఖీ సభ్యులుగా చలామణి....

**ఏటూరు నాగారం జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడిగా చలామణి, (పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీ) మెంబర్ గా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం. పాఠశాలల పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యుడిగా మహిళా టీచర్లతో అనుచిత ప్రవర్తన, అభ్యంతరకరంగా వ్యవహార శైలి. ములుగు జిల్లా విద్యాశాఖలో పాఠశాలల తనిఖీ బృందాలు (పానెల్ ఇన్స్పెక్షన్ టీం) లలో వృత్తి నిబద్ధత కలిగిన ఆదర్శవం తమైన ఉపాధ్యాయులనే కొనసాగించాలి. ఉపాధ్యాయ సంఘం బాధ్యులను పాఠశాలల తనిఖీ బృందాల నుంచి తొలగించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ గత విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ (School Monitoring) కోసం కొత్త విధానాన్ని అమలు చేస్తున్నది. దీని ప్రధాన ఉద్దేశ్యం విద్యా నాణ్యతను మెరుగుపరచడం, పాఠశాలల పనితీరును నిరంతరం సమీక్షించడం. ఈ ప్రక్రియలో ఉ పాధ్యాయులతో పాఠశాలల మానిటరింగ్ చేస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఉపాధ్యాయులలో సుమారు 2% మందిని ప్రత్యేకంగా పాఠశాలల తనిఖీ, పర్యవేక్షణ కోసం నియమించాలని విద్యాశాఖ గత విద్యా సంవత్సరం మార్గదర్శకాలు జారీ చేసింది. ఎంపికైన ప్రధానోపా ధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీలో మెంబర్లుగా ఉంటారు.

వీరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పనిచేస్తారు. పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు పాఠశాలలలో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, సిలబస్ పూర్తి స్థితి, తరగతి గది నిర్వహణ నోట్‌బుక్స్, రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం. లైబ్రరీ, ల్యాబ్, క్రీడా కార్యకలాపాలు మొదలగునవి పాఠశాలలలో తనిఖీ చేస్తారు పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీ మెంబర్లుగా ఎంపిక అయినా ఉపాధ్యాయులు నిబద్ధతతో తమకు అప్పగించిన పాఠశాలల తనిఖీ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. కానీ కొందరు ఉపాధ్యాయులు దీనిని అదునుగా చేసుకొని, పాఠశాలల తనిఖీల సందర్భంలో పలు పాఠశాలలోని ఉ పాధ్యాయులతో, మహిళ ఉపాధ్యాయిని లతో అనుచితంగా వ్యవహరిస్తున్నారని జిల్లాలోని పలు పాఠశాలలోని ఉ పాధ్యాయులు మండిపడ్డారు. పాఠశాలల పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు తమ పాఠశాలలో విద్యార్థులలో మెరుగైన అభ్యసన ఫలితాలు సాధించిన వారై ఉండాలి . విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధింప చేసిన వారై ఉండాలి. కానీ ఇందుకు విరుద్ధంగా ఉపాధ్యాయ సంఘ నాయకులుగా చలామణి అవుతూ పాఠశాలలకు డుమ్మా కొట్టేవారు, పాఠశాలలో పనితీరు సరిగా లేని ఉ పాధ్యాయులు ప్రస్తుతం పాఠశాలలో పానెల్ ఇన్స్పెక్షన్ కమిటీలో సభ్యులుగా కొనసాగుతుండడం ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అంశం. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా స్థాయి కమిటీగా ఏర్పడి, పాఠశాలల తనిఖీ కమిటీ సభ్యులుగా నియమించాల్సిన ఉపాధ్యాయులను గుర్తించి ఎంపిక చేస్తుంది. తమ వృత్తిలో ఆదర్శవంతంగా ఉండి, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులనే పాఠశాలల తనిఖీ కమిటీలో నియమించాలని జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. పాఠశాల తనిఖీ కమిటీ(పానెల్ ఇన్స్పెక్షన్ టీం) లను ఎంపిక చేసే క్రమంలో వృత్తిరీత్యా తమ పాఠశాలలో మెరుగైన విద్యా సేవలు అందించి, వృత్తి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులతో పటిష్టంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి లను పలువురు ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘ నాయకులుగా చలామణి అయ్యే ఉపాధ్యాయులు ఈ కమిటీలో మెంబర్లుగా ఉన్నారు. వారిని తొలగించాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి . కొందరు పాఠశాలల తనిఖీల సమయాలలో సంఘ నాయకులుగా వ్యవహరిస్తున్నారు. వారు నాయకత్వం వహించే సంఘంలోని ఉపాధ్యాయ సభ్యులను ఉపాధ్యాయులతో సానుకూలంగా వేరే ఉ పాధ్యాయ సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ ఉన్న ఉ పాధ్యాయులను చిన్నచూపుతో పక్షపాత ధోరణితో, సూటి పోటీ మాటలతో కించపరుస్తూ, అనుచితంగా వ్యవహరి స్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ పలువురు ఉ పాధ్యాయులు వాపోయారు. మహిళా ఉపాధ్యాయునిలతో అభ్యంతరకరంగా వ్యవహార శైలి, ప్రవర్తన తీరు ఉ ంటుందని ఫిర్యాదులు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ఎంపిక చేసే (పాఠశాలల తనిఖీ బృందాలలో) నిష్పక్షపా తంగా వ్యవహరించే ఉపాధ్యాయులను, ఏ ఉపాధ్యాయ సంఘానికి బాధ్యులుగాలేని, వృత్తి నిబద్ధత కలిగిన ఆదర్శ ఉపాధ్యాయులనే ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం కమిటీ సభ్యులను ఎంపిక చేయాలని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు విన్నవిస్తున్నాయి.


# మున్సిపల్ అనుమతి లేని లేవుట్లు, భవనం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

- అమరవీరుల స్థూపం పరిధిలో ఉన్న 1189 సర్వే నెంబర్ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి
- సర్వే నెంబర్ 1189 భూమి లో ప్రజల్లో జరుగుతున్న చర్చల పై మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పట్టించుకోని సమస్యను పరిష్కారించాలి.....



**హుస్నాబాద్, జూన్ 29, (పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ పట్టణం లో మున్సిపల్ అనుమతి లేని భవన నిర్మాణాలు లే అవుట్ల పై మున్సిపల్ అధికారులు పట్టించుకునే పరిస్థితిలేదు హుస్నాబాద్ పట్టణం లోని అమరవీరుల స్థూపం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 1189 భూమి పై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతనే వాస్తవాలు బయటకు వస్తాయి అని తెలుపుతున్నాం అదే భూమిలో కొంత భాగం సీలింగ్ భూమి ఉన్నది అని ప్రచారం ఉంది మరికొంత భూమిని భూ యజమాని కుల పెద్దలకు ఇచ్చినారు అని ప్రచారం లో ఉంది దాదాపు 30 సంవత్సరాలుగా స్థూపం దగ్గర లో ఉన్న భూమిలో ఎలాంటి వ్యవసాయ సాగు గాని నిర్మాణలు కానీ చేయలేదు పట్టణం లో భూముల రేట్లు విపరీతంగా పెరుగడం తో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో తో ప్రభుత్వ భూములు కూడ వదలకుండా అక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. పట్టణం లో మున్సిపల్ అనుమ తులు లేకుండానే వెంచర్ పేరుతో ప్లాట్లు పెట్టి అమ్ము తున్నారు దీని వలన భూములు కొన్న పేద ప్రజలు మోసపో యి ఆర్థికంగా నష్టపోతున్నారు పట్టణం లో అనేక మున్సిపల్ అనుమతి లేని భవన నిర్మాణలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు మున్సిపల్ అధికారులకు మున్సిపల్ అనుమతి లేని అక్రమ లేవుట్లు భవన నిర్మాణల పై ఎందుకు చర్యలు తీసుకో కపోవడం లో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నినిస్తున్నాం ప్రజల సొమ్ము నష్టపోయిన ఏమి లేదా అని మున్సిపల్ అధికారులను ప్రశ్నినిస్తున్నాం కనీసం హుస్నాబాద్ ప్రజలు నమ్మి ఓట్లు గెలిపించిన స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పట్టణం లోని ప్రజల సమస్యలు పట్టిం చుకోవలిసి అవసరం ఉ ఒడేది కానీ పట్టింపు లేని విధంగా వ్యవరిస్తునట్లు కనబడుతుంది ఓట్లు వేసి అధికారం లోకి తీసుక వచ్చిన ప్రజలను పట్టించుకోకపోతే ఎలా అని అడుగుతున్నాం కనీసం ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యులు పొన్నశీ ప్రభాకర్ గారు పట్టించుకోని పట్టణంలోని 1189 సర్వే నెంబర్ ను పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలు ప్రజలకు తెలియ చేయాలి అని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ హరీష్,యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, భూక్యా రాజు నాయక్, పాలుగోన్నారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో పాల్గొన్న వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, జూన్ 29, (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఇంటింటికి నిర్వహిస్తున్న ఓటర్ సర్వే కార్యక్రమాన్ని కోఆర్డినేటర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ) తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో బూత్ ఏజెంట్లు చురుకుగా పనిచేయాలని, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) అందించే వివరాలను జాగ్రత్తగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయాలని కోరారు. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ శాఖ కోఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ఫీజుల్లో గరిష్ఠ రాయితీ

## ప్రైవేట్ పాఠశాలలకు డీఈఓ రాజేందర్ ఆదేశాలు



**భూపాలపల్లి జూన్ 29. పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు గరిష్ఠ స్థాయి-లో(50 శాతం) ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్స్ (టీఎస్‌జేయూ) జిల్లా శాఖ, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖలు చేసిన వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఈఓ వెల్లడించారు. జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో జర్నలిస్టుల పిల్లలకు గరిష్ఠ ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత మండల విద్యాధికారుల (ఎంఈఓలు) ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు సూచనలు జారీ చేశారు డీఈఓ జారీ చేసిన ఈ ఉత్తర్వులను జిల్లాలోని పాత్రికేయ సంఘాల ప్రతినిధులు స్వాగతిస్తూ, పాత్రికేయ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

## ముల్కనూర్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి, జూన్ 29: (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కొరకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ముల్కనూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో సిసి కెమెరాల ప్రాముఖ్యతను, వాటి ద్వారా జరిగే భద్రతా ప్రయోజనాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించడం జరిగింది. ప్రతి గ్రామంలోని ముఖ్య కూడళ్లు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలను గుర్తించి త్వరగతిన సిసి కెమెరాల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఎంపీఓ, నాగరాజు,ఎమ్మార్వో రాజేష్,ముల్కనూర్ ఎస్సై రాజు,వంగర ఎస్సై దివ్య, పాల్గొని,గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలపై చర్చించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించి మండల భద్రతకు భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

# చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా: వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, జూన్ 29, (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ మండలంలోని రాంపూర్--రంగాపూర్ గ్రామాల్లో ఉన్న బాపూజీ చేనేత సహకార సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. సంఘం నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముషం వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడు జడల వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం రవి, సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రభులింగం, సదానందం, శాంతయ్య, బండారి శోభా-సదానందం, పద్మ, జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, జిల్లా అధికార ప్రతినిధి నేరేళ్ల మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు సజ్జు, గ్రామ శాఖల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రం, నరసింహారెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మనపల్లిలో ఈఎఫ్ ఫారాల పంపిణీ



**హుజురాబాద్ జూన్ 29, (పీపుల్స్ డైరీ) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఈఎఫ్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలపై గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి--రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుర్ర విజయ్ కుమార్, గ్రామ జీపీఓ అనూష, బీఎల్‌ఏ మిడిదొడ్డి రాజు పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# కళాశాలలు అమ్ముకొని-విద్యార్థులకు అన్యాయం చేసిన యాజమాన్యాలు

**సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**



**జమ్మికుంట జూన్ 29 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట లో గల ప్రైవేట్ కళాశాలలు అయినా స్రవంతి జూనియర్ కళాశాల మరియు విస్ డమ్ జూనియర్ కళాశాలలు ఇతరులకు అమ్ముకున్నప్పటికీ ఇంతవరకు కూడా ఆ కళాశాలలలోని సర్టిఫికెట్ లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చేర్చకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధిక ఫీజులు అడుగుతూ నానా ఇబ్బందులు పెడుతున్నారు కళాశాలలు ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్న ఇప్పటివరకు కూడా ఆ రెండు కళాశాలలో నీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు చదువు ఎక్కడ చెప్తునారో అర్థం కావడం లేదు దీనిపై వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చెయ్యండి అంతే కాకుండా ఎంతో మంది విద్యార్థులు రోజుల వారిగా కళాశాలల చుట్టూ తిరుగుతుంటే కళాశాల యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెతనట్టు వ్యవహరిస్తునారు ఈ యాజమాన్యం ఇలా ఉండగా పై స్థాయి అధికారులు కూడా కళాశాలలు మూసివేస్తే వెంటనే వాటిని వారి పరిధిలోకి తీసుకొని ప్రభుత్వ కళాశాలలో అప్పజెప్పాల్సింది పోయి ఇంత వరకు కూడా గాలికి వదిలేసారు తక్షణమే అధికారులు స్పందించి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎవరైతే ఉంటారో వారికి ఆ కళాశాలలో ఆ అధ్యాపకులే విద్యను అందించాలి అలాగే సర్టిఫికెట్ లు ఎక్కువ ఫీజులు తీసుకోకుండా ఇబ్బందులకు గురి చేయ్యకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## పాపన్న పనులను పరిశీలించిన మంత్రి పొన్నం




**సైదాపూర్ జూన్ 29 (. పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఏర్పాటు పనులు, పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఏర్పాటు పనులతో పాటు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పనుల నాణ్యతపై పలు సూచనలు చేసి, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు

## బస్వాపూర్ పెద్దమ్మ తల్లి ని దర్శించుకున్న మంత్రి



**కోహెడ జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం బస్వాపూర్ గ్రామం పెద్దమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, గ్రామాల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా పనిచేయాలని నాయకులకు సూచించారు.

## దుక్కిదున్ని విత్తనాలు జల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ జూన్ 29 (పీపుల్స్ డైరీ) :**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన లో మండలంలోని కోరెళ్ళ గ్రామంలో కూరెళ్ళలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొని నాగలి దున్ని విత్తనాలు చల్లిన పొన్నం మంత్రి ప్రభాకర్.వారు మాట్లాడుతూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఏరువాక పౌర్ణమి రోజు తెలంగాణలో వ్యవసాయ ప్రారంభ దినం తెలంగాణలో సమృద్ధి వర్షాలు పడి రైతులు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భూమాతను ప్రార్థిస్తూ కూరెళ్ళలో వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.రైతులందరికీ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉందని, ఆరుతడి పంటలు వేసి అధికంగా దిగుబడులు సాధించి ఆర్థికంగా బాగుండాలని కోరారు. దేశానికే వెన్నెముక అయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టి.డి. ఏ

**ఏటూరు నాగారం జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరీత గతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి గౌరవ ప్రాజెక్ట్ అధికారి శ్రీ.లెనిన్ వత్సల్ టోప్పో ఐ.ఏ.ఎస్. ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం గారు ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజ నులు (19) దరఖాస్తులు గౌరవ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఱ ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం గారికి మరియు డిప్యూటి డైరెక్టర్ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. అరుణా చలపురం గ్రామం వాజేడు మండలం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి విన్నపము. TGTWURJC (G) వెంకటాపురం గ్రామం వాజేడు మండలం నుండి TGTWURJC (G) వెంకటాపురం నుండి కే సముద్రం మండలం మహబూ బాబాద్ కు బదిలీ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. గంపోని గూడెం గ్రామం మంగపేట మండలం నుండి షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సి ప్రాంతము మంగపేట తహసిల్దార్ పరిధిలోని పద్మూర్ రెవెన్యు గ్రామము మరియు చేరుపల్లి రెవెన్యు గ్రామము భూమిని ఆక్రమించిన గిరిజనేతరులపై ౹ా= కేసు నమోదు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. బత్తుపల్లి గ్రామం కొత్తగూడ మండలం మహాబుబా బాద్ జిల్లా నుండి ౹ాచీవీ స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.వాజేడు నాగారం గ్రామ వాజేడు మండలం నుండి ITI,ATC ఏటూర్ నాగారం కార్యాలయం ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. మేడిపల్లి గ్రామం కాటారం మండలం జయశంకర్ భూపాల పల్లి జిల్లా నుండి మంథని నియోజక వర్గం -- జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండల మేడిపల్లి గ్రామం లో ని ఆశ్రమ పాఠశాల బిల్డింగ్ కు కలరింగ్, కాంపౌండ్ వాల్,లైటింగ్,



సెంట్రల్ లైట్లు), రిపేర్లు, కర్దేనింగ్ మరియు ఇతర అభివృద్ధి పనులు అన్ని అర్హతలు పరిశీలించి మంజూరి చేయగలరని కోరుత -- గూర్చి దరకాస్తు చేసినారు. ఐలాపూర్ గ్రామం కన్నాయి గూడెం మండలం నుండి ఐలాపూర్ గ్రామం లో గిరి వికాసం పథకం క్రింద వేసిన 26 బోర్లకు మోటార్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. బద్రు తండా గ్రామం ఖానాపూర్ మండలం వరంగల్ జిల్లా నుండి కల్వర్ట్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసి నారు. దామర వంచ గ్రామం గూడూరు మండలం మహబూ బాబాద్ జిల్లా నుండి ములుగు జిల్లా ప్రభుత్వ TWAHS (G) ఇంగ్లీష్ మీడియం మేడారం స్కూల్ నుండి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ TWAHS (G) గూడూరు స్కూల్ కు బదిలీ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. అందుగుల మీది గ్రామం వెంకటాపూర్ మండలం నుండి బుర్గు పేట గ్రామ పంచాయతి లో మా యొక్క ఏజెన్సి అందుగుల మీది గ్రామమునకు రేషన్ షాపు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. పాలం పల్లి గ్రామం మహా ముత్తారం మండలం జయశంకర్ భూపాల పల్లి జిల్లా నుండ PMRC భూపాల పల్లి లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.౹ాను కోడిశాల గ్రామం తాడ్వాయి మండలం నుండి PETC/TWJC, జగ్గన్న పెట్ లి డిప్యుటేషన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. చాల్పాక గ్రామం ఏటూర్ నాగారం మండలం నుండి Govt TW AUPS చాల్పాక స్కూల్ లో ఉన్న సోషల్ సబ్జెక్టు CRT పోస్ట్ గూర్చి దరకాస్తు చేసినారు.ఆకులవారి గ్రామం ఏటూర్ నాగారం మండలం నుండి౹ాను (౹ఔ) లో ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ప్రగళ్ల పల్లి గ్రామం వాజేడు మండలం నుండి రైతు భరోసా ఇప్పించుట గూర్చి దరకాస్తు చేస్నారు. బిట్టుపల్లి కోడిశాల గ్రామం తాడ్వాయి మండలం నుండి హన్మకొండ దేవన్నపేట ట్రైబల వెల్ఫేర్ గురుకులం మరియు పాల కుర్తి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల లో 6వ క్లాసు కి అడ్మిషన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. చాల్పాక గ్రామం ఏటూర్ నాగారం మండలం నుండి గత సంవత్సరం త్రిపూర్ లో సీటు వచ్చినందున లాప్ టాప్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. లక్నవరం గ్రామం గోవిందరావు పేట మండలం నుండి స్కూల్ వట రూములు బాత్ రూమ్ లు బిల్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. లక్నవరం గ్రామం గోవిందరావు పేట మండలం నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయుట గూర్చి విన్నపము. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (19) దరఖాస్తులు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఱ ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి మరియు డిప్యూటి డైరెక్టర్ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వీరబద్రం ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, ఏ.అనిల్ కుమార్ డిప్యూటి తహసి ల్దార్ ఎస్.డి.సి., కే.క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం.హెచ్.వో., కే.వాని డి.ఏమ్ జి.సి.సి., ఏమ్.కొండల రావు జె.డి.ఎమ్ ఐ.టి.డి.ఏ, ఏ.కిషోర్ జియాలజిస్ట్ ఐ.టి.డి.ఏ, కే.ప్రభాకర్ పేసా - కో ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ, ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ, ఎల్.శంకర్ టి.ఎస్.ఆర్.టి.సి. మేనేజర్ ఏటూర్ నాగారం మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# మూతపడిన గర్రెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

**సమిష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలకు పునర్జీవం**

**సైదాపూర్ జూన్ 29 ( పీపుల్స్ డైరీ ) :** గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల నమోదు లేక మూతపడిన గర్రెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో తిరిగి పునఃప్రారంభం కావడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి శ్రీ ఎన్. ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి వెన్నెముక వంటివని, వాటి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల నమోదు లేక మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్, పాలకమండలి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. గ్రామస్థుల సహకారం తో సుమారు 20 మంది విద్యార్థులు పాఠశాలలో నమోదు కావడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత బోధన అందుబాటులో ఉన్నాయని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచే యాలని, తల్లిదండ్రుల ఆకాం క్షలకు అనుగు ణంగా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత విశ్వాసం పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామ సమాజం భాగ స్వామ్యం కావాలని పిలుపుని చ్చారు. ఈ




సందర్భంగా గ్రామ సర్పంచ్ ను, పాలకమండలి సభ్యులను మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి మిల్కూరి శ్రీనివాస్, మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్, దేవే ందర్ రెడ్డి, సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ మాచమల్ల శ్రీకాంత్, ఉపసర్పంచ్ కౌడగాని వీరేశం, గ్రామ కార్యదర్శి రాజీవ్, వార్డు సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సీఆర్పీలు రమేష్, చక్రపాణి, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలి

- **అధికార పార్టీ నేతల అనుచరులకేనా ఇండ్లు? అనర్హుల కేటాయింపులపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి.**
- **ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరిక.**

**కరీంనగర్. జూన్ 29 పీపుల్స్ డైరీ :**కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఈరోజు అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలతో పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు.అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో గత 20 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక, కిరాయి ఇండ్లలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న



పేదలు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భర్తను కోల్పోయి, పిల్లలను సాకుతూ అత్యంత దీన స్థితిలో బతుకులీడుస్తున్న వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**అనర్హుల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి**

ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగాయని బండారి శేఖర్ ఆరోపించారు. దాదాపు 100 మందికి పైగా అనర్హులకు, ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల అనుచరులకు ఎలాంటి అర్హత లేకపోయినా ఇండ్లను కేటాయించారని మండిపడ్డారు. రాజకీయ సిఫార్సులతో జరిగిన ఈ కేటాయింపులపై తక్షణమే ఉన్నత స్థాయి కమిటీతో సమగ్ర విచారణ జరిపించి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు."అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందా? లేక లబ్ధిదారులను తీసుకొని మేమే ఇండ్లను ఆక్రమించాలా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అనర్హుల జాబితాను తొలగించి, నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేతతో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సైదాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు అండగా 'జై భీమ్'

**యూత్ లీడర్ గడ్డం విశాల్**

**సైదాపూర్ జూన్ 29 ( పీపుల్స్ డైరీ ) :** మండల కేంద్రంలోని సోమవారం గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో సరైన విద్యా వసతులు అందడం లేదని, అలాగే పాఠశాల పరిసరాల్లో ఆకతాయిల వేధింపులు ఎక్కువయ్యాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ పరిసరాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై సోమవారం నాడు 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 'జై భీమ్' యూత్ లీడర్, సామాజిక కార్యకర్త గడ్డం విశాల్‌ను కలసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. "అన్నయ్యా.. మాకు సరైన విద్య అందడం లేదు, బయట వ్యక్తుల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం.. మా సమస్యలను కొంచెం పట్టించుకోండి" అని విద్యార్థులు ఆయనకు ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన జై భీమ్ లీడర్ విద్యార్థుల ఫిర్యాదుపై గడ్డం విశాల్ తక్షణమే స్పందించారు. వెంటనే మోడల్ స్కూల్‌కు చేరుకుని అక్కడ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో కొందరు బయటి వ్యక్తులు, ఆకతాయిలు సిగరెట్లు, గుట్కాలు తాగుతూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న విషయాన్ని ఆయన గమనించారు. అంతేకాకుండా, బయట తిరిగే యువకులు బైక్‌లపై స్కూల్ పరిసరాల్లోకి వస్తూ.. ఇక్కడి విద్యార్థినులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వేధింపులకు పాల్పడుతు న్నారని తెలిసి ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు కొండంత ధైర్యం..ఈ సందర్భంగా గడ్డం విశాల్ విద్యార్థులతో, ముఖ్యంగా విద్యార్థినులతో మాట్లాడి వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. "మీకు ఎటువంటి సహాయం కావాలన్నా, ఏ కష్టం వచ్చినా నేనున్నానని హామీ ఇస్తున్నాను. ఎవరూ, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. చదువుపై మాత్రమే దృష్టి పెట్టండి" అని వారికి భరోసా కల్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై, స్కూల్ భద్రత, విద్యార్థుల భద్రత, పై విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పాఠశాల పరిసరాల్లో క్రమశిక్షణ, భద్రత కరువవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. 24 గంటల్లో రక్షణ చర్యలు! పాఠశాలలో నెలకొన్న ఈ తీవ్రమైన పరిస్థితిపై ప్రిన్సిపాల్ నుంచి రాతపూర్వక పిటిషన్ తీసుకున్న గడ్డం విశాల్, వెంటనే



స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. విద్యార్థినుల రక్షణ, స్కూల్ పరిసరాల్లో ఆకతాయిల అగడాలపై పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. రాబోయే 24 గంటల్లో పాఠశాల వద్ద సరైన భద్రత, విద్యార్థుల భద్రతపై పోలీస్ నిఘా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల దారిలో నడుస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే స్పందించి అండగా నిలిచిన గడ్డం విశాల్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## పురపాలక ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పురపాలక చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియేల్ అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సర్వసభ్య సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. సమావేశంలో పురపాలక పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, పురపాలక ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ, ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించగా, వాటిని తక్షణమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో పురపాలక వైస్ చైర్మన్ పెండేల రాజు, పురపాలక కమిషనర్ సందీప్, కౌన్సిలర్లు సైది మియా, అజ్మీర వంశీ, ఖుష్బూ మునావర్, చిల్లా విజయభారతి, రాధ కమల్ కోరి, గోపగాని రాజు, రేఖ స్వరూప్ రవిశంకర్, గందె పద్మ సదానందం, మేరుగు కార్తీక్, రంప రమ్య, దండు సారయ్య, నీరుడు ఉపేంద్ర, సోని భాయ్ కోరి, పాబోలు స్వాతి, పింగళి అనూహ్య, మహ్మద్ జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి శివకిరణ్, చెనిగరపు శృతి, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పర్రె స్వర్ణలత, అజాం, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను రద్దుచేయాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు



**పినపాక, జూన్ 29(పీపుల్స్ డైరీ ) :** యూరియా యాప్ ని రద్దుచేసి, గతంలో లాగా యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు అవసరమైన మేరకు అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు చెట్టు పెల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయమై పినపాక డిప్యూటీ తహసిల్దార్ రమేష్ కు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా కావాలంటే యాప్ ద్వారా పొందాలని ప్రభుత్వం నిబంధన పెట్టడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని, యూరియా సకాలంలో అందకపోవడం వలన, రైతులు తమ పంటలకు యూరియాను సకాలంలో వేసుకోలేక పంటలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా యాప్ ని రద్దుచేసి, గతంలో లాగ యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు అవసరమైన మేర అందించాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు ఇచ్చే రైతు భరోసాను అందించాలని, కౌలు రైతులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డులను ఇచ్చి, వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాడి లక్ష్మయ్య, సప్పిడి లక్ష్మయ్య, తోలెం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సమైఖ్య జిల్లా అధ్యక్షుడి గా బానోత్ రాంబాబు



**ఏన్కూరు జూన్ 29 పీపుల్స్ డైరీ :** తెలంగాణ గిరిజన సమైఖ్య జిల్లా అధ్యక్షుడి గా ఏన్కుర్ మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బానోత్ రాంబాబు నీ ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన సంఘ జిల్లా కౌన్సెల్ సమావేశంలో జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకోవడం జరిగింది. పార్టీ కుటుంబం నుండి వచ్చిన రాంబాబు అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) మండల, జిల్లా స్థాయిలో విద్యార్థి నాయకుడిగా పని చేసినాడు.విద్యారంగ సమస్యలపై పోరాడే క్రమంలో జైలు కి కూడా వెళ్ళినాడు.ప్రస్తుతం ఏన్కుర్ మండల సీపీఐ సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఈ రోజు జరిగిన సంఘ జిల్లా కౌన్సిల్ లో అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లడుతూ నా పైన నమ్మకం తో నన్ను జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకోన్న గిరిజన సంఘం జిల్లా నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి ధన్య వాదాలు తెలిపారు.గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలపై పోరాడడానికి ప్రత్యేక కార్య చారణతో ముందుకు వెళ్తామన్నారు

## సర్ పై సమావేశం




**చిట్యాల, జూన్ 29(పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కు సంబంధించి మండలంలో 38 పోలింగ్ బూతులు కలవని వాటికి సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాలపల్లి స్పెషల్ ఆఫీసర్లు గా మండల అధికారులను నియమించడం జరిగిందని వారితో సోమవారం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల తాసిల్దార్ వసంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ మరియు అట్టి సమాచారాన్ని తీసుకొని ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసినదిగా అందుకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులతో అనుసంధానం చేసి వచ్చేనెల 24 తారీకు లోపు 100% ఓటర్ లిస్టులో ప్యూరిఫికేషన్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ వెటర్నరీ డాక్టర్ అజయ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనసు మారాలని పూజలు



**ఆత్మకూరు, జూన్ 29 ( పీపుల్స్ డైరీ):** తెలంగాణ పబ్లిక్ స్కూల్ నీరుకుల్లా గ్రామం లోనే కొనసాగాలని, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మనసు మారాలని నీరుకుల్లా, పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాల ప్రజలు నీరుకుల్లా లో స్వయంభుగా వెలసిన శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామికి సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరుకుళ్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా ఎమ్మెల్యే ఎందరో పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇచ్చిన వారవుతారని, మూడు గ్రామాల ప్రజల గుండెల్లో నిలిచిపోతానని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మానగాని శంకర్, తాటిపర్తి మోహన్ రావు, ఎన్నపురెడ్డి రాజిరెడ్డి,దగ్గు సమ్మారావు,లక్కర్సు రాజశేఖర్, అంకతి రాజకుమార్, తాటిపర్తి సమ్మారావు, వేద పండితులు మధ్య వరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మోడల్ మార్కెట్‌లో సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ నాయకుల వినతి

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** నూతనంగా ప్రారంభించిన కూరగాయల మోడల్ మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ ఇల్లందు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు వ్యాపారులు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. మార్కెట్‌లో తలెత్తుతున్న సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎం.డి. అబ్దుల్ జబ్బార్, మాజీ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ నబి, నారపాక వసంతరావు, షేక్ గాజీ, పర్కపల్లి రవి, లలిత్ కుమార్ పాసి, షేక్ ఇమ్రాన్, టి. శ్రీనివాస్, తుంగపల్లి మహేష్, ఖమ్రు, గోల్డ్ ఇమ్రాన్, వంగ సునీల్, బజారు సత్యనారాయణ, మునిగంటి శివ, ఎం.డి. అమీర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, జూన్ 29 (పీపుల్స్ డైరీ) : ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడుతూ... వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని, వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని,

మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు. యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం.శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులున్నారు.



## విజయ సంకల్ప సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు



**చిట్యాల, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం జరగబోయే భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి బిజెపి చిట్యాల మండలం బూత్ అధ్యక్షులు తరలి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ జీ తెలంగాణ మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం హన్మకొండలో బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి మండలం బూత్ అధ్యక్షులు తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా జాతీయ నాయకత్వం తెలంగాణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీదే విజయం దిశగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి బూత్‌లో కాషాయ జెండా ఎగరవేయాలన్న ఉక్కు సంకల్పంతో భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరిస్తోందన్నారు.

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ చెన్నవేని సంపత్ కేంసారపు ప్రభాకర్ రాజ్ కుమార్ బుర్రి తిరుపతి జయపాల్ ఏలేటి వెంకన్న గోపగాని స్వామి చందు ఎర్రబోయిన సదయ్య శ్రీపెల్లి సతీష్ కదం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఘనంగా పిఆర్టియు టీఎస్ సభ్యత్వ నమోదు



**నల్లబెల్లి, జూన్ 29: పీపుల్స్ డైరీ :** పిఆర్టియు టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ మరియు ఆశ్రమ పాఠశాలల్లో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సహకారంతో ఉపాధ్యాయులకు త్వరలోనే సర్వీస్ రూల్స్ సాధిస్తామని, జూలై 15 నాటికి అందరికీ ఆమోదయోగ్యమైన హెల్త్ కార్డులు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. రానున్న మూడు నెలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి (గ్రా=జ) సాధించేందుకు పిఆర్టియు టీఎస్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. అలాగే, కేజీబీవీ మరియు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు 'మినిమం టైం స్కేల్' కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం నెలకు 2000 కోట్ల నిధులతో రానున్న మూడు నెలల్లో సమస్యలు తీరుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, బానోతు కృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి. శ్రీధర్ బాబు, రవీందర్, లాక్య నాయక్, హరిచంద్ర, ఉపాధ్యాయులు రవికుమార్, సిఆర్పి రవి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతం చేయాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

**చిట్యాల, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో మండలాలో గ్రామాలలో కులమతాలకు అతీతంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వాలను తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా జరపాలని గ్రామ గ్రామాన సంఘాన్ని బలోపేతం చేయాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశానికి సభ్యత్వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులాలకు మతాలకు సంబంధించిన గొప్ప సంఘసంస్కర్త అందరివాడన్నారు.



దేశ ప్రజల భవిష్యత్ తరాల కోసం భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. దళిత బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుని ఆశయాలను కొనసాగించాలన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వాలను కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీల, వివిధ సంఘాల నాయకులు సభ్యత్వాలను తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కు అన్ని సౌకర్యాలు కల్పించారని తెలిపారు. 1976లో స్థాపించబడిన అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఘనంగా జరపాలన్నారు. హైదరాబాదులో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు గిన్నిస్ బుక్ రికార్డ్ డాక్టర్ జె బీ రాజు చైర్మన్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య అధ్యక్షతన జరిగే 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు గ్రామ మండల జిల్లాల నుండి దళిత బడుగు బలహీన వర్గాలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం యొక్క సభ్యత్వాలను అందించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ వాది కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతిదీ దొడ్డి కిష్టయ్య అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మండల సీనియర్ నాయకులు రాజమౌళి గురుకుంట్ల కిరణ్ పుల్ల సమ్మయ్య గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అమ్మే బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిరిపెల్లి రమేష్

చిట్యాల, జూన్ 29 (పీపుల్స్ డైరీ) : ప్రభుత్వ భూములను అక్రమంగా అక్రమించి అమ్ముతున్న బ్రోకర్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విముక్తి చిరుతల కచ్చి పార్టీ ( వీసీకే )పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సిరిపల్లి రమేష్ సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ శివారులో సర్వేనెంబర్ 308 లో 100 డబుల్ బెడ్ రూముల ఉత్తరం వైపున ఉన్నటువంటి ప్రభుత్వ ఇండ్ల స్థలాలు ఆక్రమించి అమ్ముకున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అదే క్రమంలో ముచినిపర్తి శివారులో 186 సర్వే నెంబర్ లో భారీ భూ కుంభకోణం జరుగుతుందని ఇట్టి భూమి ఆక్రమించి అమ్ముకున్న బ్రోకర్ల పై తగు చర్యలు తీసుకొని అట్టి ప్రభుత్వ భూమి ప్రజా ప్రయోజనాలకు లేదా భూమిలేని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేసి పేద కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించాలని ఆయన కోరారు. పిఓటి చట్టం 1977 ప్రకారం ప్రభుత్వ భూములు అమ్మడం కొనడం నిషేధింపబడిందని పై సర్వే నెంబర్ లోని భూములను కాపాడాలన్నారు. లేనిపక్షంలో భూమిలేని పేద ప్రజలు అర్హులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



# గణపసముద్రానికి రామప్ప జలాలు...

- గ్రావిటీ కెనాల్ ద్వారా నీటి తరలింపునకు అధికారులకు ఎమ్మెల్యే గండ్ర ఆదేశాలు
- గణపసముద్రం నుంచి ఆయకట్టు కాలువలకు నీటి విడుదల
- తైబందు నిర్ణయించి వ్యవసాయ పనులు ప్రారంభించాలి
- వర్షాబావ పరిస్థితి దృష్ట్యా గ్రావిటీ జలాలతో నింపాలి - టూరిజం కాటేజీలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- గణపసముద్రాన్ని బెస్ట్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామ తీర్చిదిద్దుతాం





**గణపురం, జున్ 29 (పీపుల్స్ డైరీ) :** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రామప్ప చెరువు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా వంగపల్లివాని చెరువుకు, అక్కడి నుంచి గణపసముద్రానికి నీటిని తరలించే చర్యలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం ఆనకట్టపై ఉన్న శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితులు గోవర్ధన వేణుగోపాలా చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి ఆనకట్ట పరిసరాలను పరిశీలించి పలు అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు సాగు పనులు నిరాటంకంగా చేపట్టేలా అవసరమైన నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయకట్టు కాలువల శాశ్వత లైనింగ్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని, పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోట కాలువలోని కుండీ మూలమలుపు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తుచేస్తూ, ప్రమాదాల నివారణకు సమీపంలోని నీటి బావిని పూడ్చివేసి రహదారికి దూరంగా కుండీ భాగాన్ని విస్తరించాలని సూచించారు. అలాగే కాలువల వెంట కట్టలను బలోపేతం చేసి చివరి ఆయకట్టు పొలాల వరకు వాహనాలు సులభంగా వెళ్లేలా అభివృద్ధి చేయాలని తెలిపారు. రెవెన్యూ నక్షాలను ఆధారంగా తీసుకుని పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో కాల్వకట్ట పనులను పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశించారు.

**టూరిజం కాటేజీల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

గణపసముద్రం ఆనకట్టపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టూరిజం కాటేజీల పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వయంగా పరిశీలించారు. ఆధునాతన కాటేజీలు, బోటింగ్ పాయింట్, పార్కు, ఫుడ్‌కోర్టు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. గణపసముద్రాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పర్యాటకులకు అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. నీటి పారుదల, పర్యాటక అభివృద్ధి పనులు పూర్తయితే ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అడ్లూరి రాజేశ్వర రావు, ఇరిగేషన్ డిఈ సదయ్య, ఏఈ సమ్మయ్య, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ, నాయకులు చోటే మియా, దూడపాక శంకర్, బత్తిని శివశంకర్ గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కోడెపాక అనిల్, జానీ, రైతులు రవీందర్ రెడ్డి, కసిరెడ్డి వెంకన్న, మాదాసు అర్జున్, ఒల్లాల సుదర్శన్, మార్కళమొగిలి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

## డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ



**పీపుల్స్‌డైరీ–హనుమకొండ :** హనుమకొండ బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని హనుమకొండ కలెక్టరేట్ గ్రీవెన్స్ లో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎర్ర చంద్రమౌళి మాట్లాడుతూ గత ఆగస్టు లో వరంగల్ ఇంచార్జి మంత్రి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారని, ఏడాది కావొస్తున్న నేటికి అండర్ గ్రౌండ్ డ్రెనేజిని ప్రజలకు అందుబాటులో తీసుకొని రాలేదని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ పని చేయకపోవడంతో మురుగు, మల మూత్రం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని డ్రైనేజీ సిస్టమ్ ను అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలిస్తున్నారే కానీ పరిస్కారం చూపడం లేదని విమర్శించారు. వర్షాలు ప్రారంభమైయ్యాయని పరిస్థితి మరింత జఠిలంకాకముందే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ కృష్ణ, సౌరం రఘు, దరిగి రమేష్, గద్దెపాటి సాయికుమార్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగుమందులను అరికట్టాలి

## యూరియా నేరుగా రైతులకు అందించాలి : ఏఐకేఎంఎస్ డిమాండ్
## రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని వినతి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల విక్రయాలను అరికట్టాలని, యూరియాతో పాటు ఇతర ఎరువులను ఆన్‌లైన్ విధానానికి బదులుగా నేరుగా రైతులకు అందించాలని, పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందులో భారీ ప్రదర్శన నిర్వహించారు. న్యూ డెమోక్రసీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వందలాది మంది రైతులు ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు తుపాకుల నాగేశ్వరావు, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి యాదలపల్లి సత్యం, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మూడు మాలు మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించాలని కోరారు. యూరియా యాప్ విధానాన్ని రద్దు చేసి యూరియా, డీఏపీ, 20-20, పొటాష్ వంటి ఎరువులను నేరుగా రైతులకు సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పించాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నగదును విడుదల చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు 10 కిలోల చొప్పున తరుగు తీసే విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పోడు సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించిన నాయకులు, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే బకాయిలు చెల్లించాలని, మొక్కజొన్న కొనుగోలు చేసిన రైతులకు కూడా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు పూనెం కోటయ్య, నాయకులు వాంకుడోతు శ్రీను, కోడి పాపయ్య, భూక్యా లక్ష్మి, తుడుం శ్రీను, గుగులోత్ బిచ్చ, మంగ్య, సొరట్, రమేష్, గోగ్గెల రాజు, కాంతారావు, చింత నరసింహారావు, దేవుల, తులుశ్య, లక్ష్మి, జోగా కృష్ణ, అనిల్, బొగ్గారాపు వెంకన్న, కిన్నెర రాజన్న, చిన్నస్వామి, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలి

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రైతులు

**కేసముద్రం, జూన్ 29 (పీపుల్స్ డైరి )** కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో తాజాగా జారీ అవుతున్న పట్టాదారు పాస్ పుస్తకాలకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి ఆధ్వర్యంలో రైతులు హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను వేర్వేరుగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా తమ గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో అమలైన రైతుబంధు పథకం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతు భరోసా పథకం కింద మొత్తం 16 విడతల ఆర్థిక సాయం తమకు అందలేదని తెలిపారు. అంతేకాకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల రైతు బీమా పథకం కూడా వర్తించక, ఈ కాలంలో మృతి చెందిన పలువురు రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో గ్రామంలోని రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాల జారీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని పేర్కొన్నారు. అయితే రైతు భరోసా పథకానికి ఈ నెల 15వ తేదీలోపు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారికే అవకాశం కల్పించారని, తమ గ్రామ రైతులకు కూడా ఈ విడతలోనే రైతు భరోసా నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై రాజ్యసభ సభ్యుడు, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. గ్రామంలో తాజాగా జారీ అయిన పట్టాదారు పాస్ పుస్తకాలను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు తెలిపారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు జాటోత్ వెంకన్న, గుగులోత్ లచ్చు, వీరా సింగ్, వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మామునూర్ 4వ బెటాలియన్‌లో మహబూబాబాద్ పోలీసులకు విపత్తు నిర్వహణ పై శిక్షణ



**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** మామునూర్ 4వ బెటాలియన్‌లో డిజాస్టర్ మానేజ్మెంట్ లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్ నుండి మరియు మహబూబాబాద్ సివిల్ పోలీసులు 30 మంది బేసిక్ ఫస్ట్ రెస్పాన్స్ (బి.ఎఫ్.ఆర్.సి) కోర్స్ చేయడానికి 4వ బెటాలియన్ కు రావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి హాజరైనారు. ఈ శిక్షణలో భాగంగా వీరికి ముఖ్యంగా నాలుగు విభాగాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. మొదటి విభాగం ఎమ్ఎఫ్ఆర్ (మెడికల్ ఫస్ట్ రెస్పాండర్) గురించి రెండవ విభాగం సిఎస్ఎస్ఆర్ (కాలేప్సెడ్ స్ట్రక్చర్ సెర్చ్ అండ్ రెస్క్యూ), మూడవ విభాగం రోప్ రెస్క్యూ,నాలుగవ విభాగం ఎ.డి.ఆర్.సి (ఆక్వాటిక్ డిజాస్టర్ రెస్పాన్స్ కోర్స్) గురించి నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి తెలియజేసారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా డిఎస్పి శ్రీనివాస్,13వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, 4వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ ఈ.వీరన్న, జె.రాజేందర్ ఆర్ఐలు రవి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ బెటాలియన్ అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించుకున్న సినీ నటుడు సుమన్

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు
- స్వామిని దర్శించుకోవడం నా అదృష్టం : సుమన్
- భక్తజన సందోహంతో దేవాలయ ప్రాంగణం



**నల్లబెల్లి జూన్ 29 పీపుల్స్ డైరీ :** ప్రముఖ సినీ నటుడు కలియుగ ఆరాధ్య దైవం శ్రీ శ్రీనివాసుని ప్రతిరూపంగా నటనతో తెలుగు ప్రజల మనసు గెలుచుకున్న మహానుభావుడు సుమన్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం సందర్శించారు. ముందుగా దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న సినీ నటుడు సుమన్ కు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గందె శ్రీనివాస్ గుప్తా, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ మూల విరాట్ శివలింగానికి లక్ష ఎనిమిది బిల్వదళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ కలిశారాధన కార్యక్రమం చేపట్టిన నటుడు సుమన్ ఆలయ ప్రాంగణంలోని సకల దేవతలను సందర్శించారు. అనంతరం దేవాలయ శాశ్వత ధర్మకర్త తాటిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ విశ్రాంత ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు చేతుల మీదుగా సినీ నటుడు సుమన్ కు మహత్ ఆశీర్వాదాన్ని అందించి జ్ఞాపికను అందజేశారు. దేవాలయం అర్చకులు పెందోట మురళీమోహన్ ఆచారి, ఉప్పునూతల బ్రహ్మచార్యులు, మూల విరాట్ కు ప్రత్యేక అలంకరణ చేసి ప్రసాద వితరణ చేపట్టారు.



**ఆ పరమశివుని దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా : సినీ నటుడు సుమన్**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నారని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు యావత్ భారతదేశం పాడిపంటలతో వ్యాపార వాణిజ్యాలతో అభివృద్ధి పథంలో నడిచి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య, సినీ నటుడు సుమన్ బాల్యమిత్రుడు ప్రముఖ ప్రొడ్యూసర్ శ్యామల గణేష్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్, పడాల మురళి,రామిని సంతోష్, మార్త మార్కండేయ ముత్యాల కుమార్ పురం సతీష్ గుండాల చంద్రమౌళి గంగిశెట్టి నాగభూషణ్ మిట్ట గడపల సాంబయ్య ఉప్పుల రాజేష్ గ్రామస్తులు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సినీ నటుడు సుమన్ ను చూసేందుకు వచ్చిన గ్రామస్తులు భక్తులు తండోపతండాలుగా ప్రాంగణంలో చేరుకొని ఆయనతో ముచ్చటించారు దీంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది, ఈ నేపథ్యంలో సినీ నటుడు సుమన్ తో మండల ప్రజలు ఫోటో ఫోజులు ఇచ్చి ఆనందంగా గంతులు వేశారు.

# కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ



**కేసముద్రం జూన్ 29 (పీపుల్స్ డైరి )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో సామాజిక తనిఖీ కార్యక్రమం పరిశోధన పర్యవేక్షకుడు సంపత్ రావు ఆధ్వర్యంలో, పరిశోధకుడు చింతల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. తనిఖీ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సామాజిక తనిఖీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, పరిపాలన విధానాలపై సంతృప్తి వ్యక్తం చేసిన బృందం, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్ మాట్లాడుతూ పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ పథకాల అమలు, విద్యార్థుల సంక్షేమ చర్యల గురించి వివరించాడు. సామాజిక తనిఖీ బృందం చేసిన సూచనలను సానుకూలంగా స్వీకరించి, వాటి అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపాడు. అనంతరం సామాజిక తనిఖీ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లింగాల కవిత పిచ్చయ్య, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశమై పాఠశాల పనితీరు, విద్యా నాణ్యత, మౌలిక వసతులపై అభిప్రాయాలను సేకరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం, భేతి సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, మహంకాళి ఏకాంబరం, రాగి బిక్షపతి, వీణవంక రాజేంద్రచారి, బాసాని బాలశౌరి రెడ్డి, ఓడపల్లి రాము, దేహదారుఢ్య శిక్షకుడు కొప్పుల శంకర్, ఎం.డి. జుబేర్ అలీ, కారుముచ్చు పార్వతి, కొడారి రాములు, మార్గం శ్రీనివాస్, గడపురం నాగరాజు, ఆవుల లింగయ్య, సమూహ వనరుల వ్యక్తి ఉదయ్, ఎస్. రాధాదేవి, ఎస్. సునీల్, గని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గాజే వేణుగోపాల్, కార్యదర్శి గా పాలకుర్తి సదానందం ఎన్నిక





**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** వరంగల్ జూన్ 29 టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం సోమవారం రోజున టీయన్జీ ఓస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా కేంద్ర సంఘ సహ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ విచ్చేసి రామ్ కిషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ఏర్పడుతున్న జిల్లా అధ్యక్షులు ఖాళీ నీ ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా ఉన్నటువంటి గాజే వేణుగోపాల్ ను జిల్లా అధ్యక్షులుగా, అలాగే కార్యదర్శిగా పాలకుర్తి సదానందం ను, కోశాధికారి గా కిరణ్ కుమార్ ను నియమించినట్లు రామ్ కిషన్ తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షులు గాజ వేణుగోపాల్ పశుసంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు, సంఘంలో 22 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేస్తూ ,ప్రస్తుతం టీఎన్జీవో జిల్లా కార్యదర్శిగా, గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిగా, టీఎన్జీవో వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, కోశాధికారిగా, సహాయ కార్యదర్శిగా అనేక పదవులు చేపట్టి సంఘం యొక్క అభ్యున్నతికి కృషి చేయడం వల్ల ఈ పదవి లభించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో అధ్యక్షులు గా నియమించిన కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేన్ ,సహాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ , సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కేంద్ర సంఘ నాయకులు రాము నాయక్ , వేముల వెంకటేశ్వర్లు గారికి, ధన్యవాదాలు తెలుపడం జరిగింది. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘ శ్రేయస్సు కోసం పాటుపడుతూ, జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రంగా సంఘం ద్వారా కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం కోశాధికారి కిరణ్ కుమార్ మరియు సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్, జిల్లా కార్యవర్గం సభ్యులు వంశీధర్ బాబు, గద్దల రాజు, రమాదేవి, ఇంద్రాసిన రెడ్డి, రజినీకాంత్, శరత్, రామకృష్ణ, గణేష్, యూసఫ్, శ్రీజ్యోతి,సునీతా, పద్మ, కవిత,నాయర్,మరియు తలుక అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# చల్లసముద్రం, రెపల్లెవాడ, ఒడ్డుగూడెం, ధనియాలపాడు గ్రామాల్లో కాంగ్రెస్ సమావేశాలు

## కొత్త గ్రామ కమిటీల ఏర్పాటు, కాంగ్రెస్‌లో చేరిన కూటమి నేతలు

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మండల రాంమహేష్ ఆధ్వర్యంలో చల్లసముద్రం, రెపల్లెవాడ, ఒడ్డుగూడెం, ధనియాలపాడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో భాగంగా నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గాల ఎంపిక ప్రక్రియ చేపట్టి, పార్టీ సంస్థాగత బలోపేతంపై నాయకులు చర్చించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చల్లసముద్రం గ్రామానికి చెందిన కూటమి నేతలు మల్లంపల్లి బుచ్చయ్య, కాటూరి శ్రీను, మెరుగు యల్లయ్య, శ్రీను తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంమహేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చా సాయమ్మ, తాటి యశోద, బోడా కిషోర్, నాయకులు తాటి భిక్షం, కల్తీ పద్మ, కాకటి భార్గవ్, పాయం కృష్ణ ప్రసాద్, పోటు రవి, మాళోత్ ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ సీపీగా ఎన్. శ్వేత నియామకం

వరంగల్, **జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్న సన్‌ప్రీత్ సింగ్‌ను రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో 2012 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.ప్రస్తుతం హైదరాబాద్ నార్త్ జోన్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. శ్వేత, గతంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ, సిద్దిపేట పోలీస్ కమిషనర్, హైదరాబాద్ డీసీపీ, డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారు. పదేళ్ల సేవా కాలంలో మొత్తం తొమ్మిది ముఖ్యమైన పోస్టింగుల్లో పనిచేసిన అనుభవం ఆమె సొంతం.



ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్. శ్వేత ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి, 2012లో యూపీఎస్సీ ద్వారా ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. అనుభవజ్ఞురాలైన అధికారిణిగా గుర్తింపు పొందిన ఆమె నియామకంతో వరంగల్ పోలీసింగ్‌లో మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 31 మందికి జరిమాన

**మట్టెవాడ, జూన్ 29 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 31 మందినిని కోర్టులో హాజరు పరచగా వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అంకేశ్వరపు కమలాకర్ రూ.21,700/- జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ నలుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూ.2,000/- జరిమాన విధించినట్లు సీఐ సుజాత వెల్లడించారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**మహబూబాబాద్, జూన్ 28 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సమీకృత జిల్లా కార్యాలయంలో పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునగాల మహేష్ బోనగిరి మధు మాట్లాడుతూ జిల్లాలో 2026 - 27 నూతన విద్యా సంవత్సరం ప్రారం భమైన నేపద్యంలో విద్యార్థుల శ్రేయస్సు, విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా మీరు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల సంపూర్ణంగా అందుబాటులో లేవు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు సమయానికి అందడం లేదు. దీని వలన విద్యార్థుల విద్యా సముపార్జనపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కొన్ని పాఠశాల భవనాలకు మరమ్మతులు అవసరం ఉన్నది. మిడ్-డే మీల్ (మధ్యాహ్న భోజన పథకం) కూడా నాణ్యంగా అందించాల్సిన అవసరం ఉన్నది. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి, సంబంధింత అధికారులకు ముందస్తు సమాచారం ఇస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశా రు. మరోవైపు ప్రవైట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా విద్యా సంస్థలను నిర్వహిస్తున్నాయి. అనుమతులు లేకుండానే బ్రాంచీలు పేరుతో పాఠాలను నిర్వహిస్తున్నాయి. విద్యార్థుల నుండి అధిక ఫీజులను వివిధ పేర్లతో వసూలు చేస్తున్నాయి. యూనిఫాం , షూ, నోట్ బుక్స్ వంటి వస్తువులను పాఠశాల లోనే విక్రయిస్తున్నాయి. నిబంధనలు పాటించని విద్యా సంస్థలను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునగల మహేష్ బోనగిరి మధు జిల్లా కోశాధికారి భారత్ విష్ణు జిల్లా నాయకులు షబ్బీర్ సంజయ్ మండల నాయకులు పార్థు, అనిల్, సంపత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సిరికొండ



**చిట్యాల, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి సోమవారం పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పలువురికి సీఎంఆర్ చెక్కులను అందించారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన నోముల సదమ్మ జిల్లాని జూకల్ గ్రామంలోని తాంపు భద్రయ్య సౌడ కిషన్లు ఇటీవల మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న సిరికొండ మధుసూదనా చారి వారి ఇండ్లకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురికి ఆర్థిక సాయం అందించారు. పరామర్శల అనంతరం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఎంపేడ్ గ్రామానికి చెందిన శ్రీపతి రాజుకు 60 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ రత్న రవి కన్నెబోయిన అశోక్ చంద్రమౌళి జంబుల చంద్రమౌళి బండి రాజ మొగిలి నోముల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో సహకార వారోత్సవాలు

**ఏన్కూరు జూన్ 9 పీపుల్స్ డైరీ :** సహకార వారోత్సవాల లో భాగంగా గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టి పల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సొసైటీ జెండా ఆవిష్కరించడం జరిగినది. అనంతరం కార్యక్రమంలో భాగంగా సొసైటీ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. సొసైటీ జరిగే అన్ని సేవలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని సంఘంలో నిర్వహించే వరి మొక్కజొన్న కేంద్రాల ద్వారా పంట ని అమ్ముకొని మద్దతు ధర పొంది బోనస్ కూడా పొందాలని చైర్మన్ మాట్లాడారు. సొసైటీ లు పల్లెటూర్లకు పట్టుకొమ్మలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమల రావుగ డైరెక్టర్లు మాలోత్ బామన, అమరానేని కోటేశ్వరమ్మ , రాయాల నరసింహారావు , కొనకళీచి వెంకటేశ్వర్లు , పూలబాల నరసింహారావు, చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్ , మేడ ధర్మ రావు ఉమ్మినేని శేఖర్, ఆది నరసింహారావు , ఆది వెంకటేశ్వర్లు , అత్తలూరి కోటచారి ,ఈవూరి సైదులు రైతులు, సొసైటీ సెక్రటరీ మీరా మరియు సిబ్బంది పాల్గొన్నారు



# సంఘటితంగా పనిచేసి నగరాభివృద్ధికి కృషి చేద్దాం!

### ప్రజావాణిలో 78 ఫిర్యాదులు స్వీకరణ.. సత్వర పరిష్కారానికి ఆదేశాలు - జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

**మట్టెవాడ, జూన్ 29 (పీపుల్స్ డైరీ):** సంఘటితంగా పనిచేస్తూ గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు. సోమవారం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొనసాగుతున్న ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరం ఎక్కడా ముంపునకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలు తమకు కేటాయించిన బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కార్పొరేషన్ సమర్థవంతమైన నిర్వహణకు ఆదాయ వనరులు అత్యంత కీలకమని పేర్కొన్న కమిషనర్, రెవెన్యూ వసూళ్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సుస్థిర నిర్వహణకు పన్నుల వసూళ్లు ఆయువు పట్టులాంటివని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని



చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన గ్రేటర్ వరంగల్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సంపూర్ణ సహకారం అవసరమని అన్నారు. ఉద్యోగులకు విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, నగరాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలో సందర్శనలు చేస్తూ, శాఖల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించి పనితీరును పరిశీలిస్తామని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌ను పరిశుభ్ర, ప్రణాళికాబద్ధ, ప్రజానుకూల నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కమిషనర్ వెంకన్న స్పష్టం చేశారు అంతకుముందు కమిషనర్ చాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ నగరాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పాత్రికేయుల సూచనలు, సలహాలను స్వీకరిస్తూ వారి సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారీగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 29, ఇంజనీరింగ్ 29,రెవెన్యూ 10, హెల్త్ అండ్ శానిటేషన్ 5, నీటి సరఫరా -- 5 మొత్తం కలిపి 78 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సీపీ రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రెటరీ అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న



**మట్టెవాడ, జూన్ 29 (పీపుల్స్ డైరీ):** ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్‌గా నియమితులైన టి.వెంకన్న సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నగరానికి చేరుకున్న కమిషనర్‌కు జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికారులు మడికొండ గ్రాండ్ ఎంట్రన్స్ వద్ద పుష్పగుచ్ఛం అందచేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ టి.వెంకన్న వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చా రణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థప్రసాదం, శేషవస్త్రాలను సమర్పిం చారు. తదనంతరం హనుమకొండలోని ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, నగర పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు సమర్థవంతమైన పౌర సేవల అందింపుపై చర్చించారు. కొత్త కమిషనర్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు.



## కమిషనర్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు

**మట్టెవాడ, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.వెంకన్న సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను హన్మకొండ కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ నూతన కమిషనర్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవల అందజేత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై వారు చర్చించారు.

## డిగ్రీ దండగ కాదు...పండుగ

### మాస్టర్ జి కళాశాలలో డిగ్రీ, పీజీ సిలబస్‌పై అవగాహన




**హనుమకొండ, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ పీజీ కళాశాలలో నూతన 2026-27 సంవత్సరం డిగ్రీ పీజీ సిలబస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి మాట్లాడుతూ... డిగ్రీ దండగ కాదు...పండుగ అని రాబోవు రెండు దశాబ్దాలు విద్యారంగం చాలా కీలకం అన్నారు.. కొత్తగా కొన్ని కోర్సులు తీసుకువచ్చినట్లు ట్రెండింగ్ సబ్జెక్ట్స్ తీసుకురావడం జరిగిందని ప్రతి అధ్యాపకులు కొత్త సమాచారాన్ని నూతన సిలబస్ కు అనుగుణంగా అవగాహన పరుచుకుంటూ ముందుకు సాగాలని అలాగే కొత్త టెక్నాలజీని పునికిపుచ్చుకోవాలని అన్నారు. మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ.... అధ్యాపకులు ఎప్పటిక ప్పుడు నూతన సిలబస్ ను అవగాహన చేసుకుంటూ విద్యార్థులు అద్భుతంగా వాళ్ళు ఉద్యోగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.. అలాగే కళాశాలలకు విశ్వవిద్యాలయం కు అనుసం ధానం ఉండాలని అన్నారు... కొత్త కోర్సులు వచ్చినప్పుడు అవగాహన సదస్సు నిర్వహించుకోవాలని అన్నారు...కాకతీయ యూనివర్సిటీ ఓఎస్డి ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... కొత్త సిలబస్ ను ఫ్రేమ్ చేయడంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి ఎన్నో సలహాలు ఇవ్వడం కూడా జరిగింది అని అన్నారు... కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ప్రోలరామ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు మరియు వివిధ సంస్థలతో అనుసంధానం ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ సంగం రెడ్డి అచ్యుత్ రాజ్, విశ్వ రాజ్, ధనరాజ్, లక్ష్మీ నరసింహారావు, సూర్యనారాయణ, ధనలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్, అశోక్, అనురాధ, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల హాస్టళ్లలో తనిఖీ



**గోవిందరావుపేట, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి చల్వాయి తెలంగాణ మోడల్ స్కూల్, గోవిందరావుపేట ఎస్సీ బాలురహాస్టల్, గోవిందరావుపేట బీసీ బాలికల హాస్టళ్లను మంగళవారం డిప్యూటీ సీఈవో తనిఖీ చేశారు. సీఈఓ వెంట గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యదర్శి, హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు,

## సారా స్థావరాలపై మెరుపు దాడి



**కరకగూడెం, జూన్ 29(పీపుల్స్ డైరీ) :** కల్వల నాగరం సమీపంలోని అటవీ ప్రాంతంలో సారా స్థావరాలపై కరకగూడెం పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించే బిందెలు, గిన్నెలు తదితర సామగ్రిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా సారా తయారు చేసినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి.వి.ఎన్. రావు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, సారా తయారీదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వెల్లడి



**మట్టెవాడ, జూన్ 29 (పీపుల్స్ డైరీ):** వరంగల్ తూర్పులో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ఇస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు అన్నారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కొండా మురళిని జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు., ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కొండాను జర్నలిస్ట్ ప్రతినిధులు కోరారు. కాగా దానికి స్పందించిన ఆయన అర్హులైన వారందరికీ ఇస్తానని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, సీనియార్టీ బేస్ మీద ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు పారదర్శకంగా పని చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంఖ్య చాలా కనబడుతుంది కానీ ఆ మేరకు వార్తా కథనాలు కనబడడం లేదని ఆయన అన్నారు. ఇకనుంచైనా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని మురళి కోరారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అప్పగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు కోరుకొప్పుల నరేందర్, జక్కు విజయ్, కందుల శ్రీధర్, జన్ను స్వామి, విజయన్, హరీష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది

- కల్లూరులో పరిపాలన, మౌళిక వసతుల కేంద్రాలను తీర్చిదిద్దుతాం
- రైతు బలపడితేనే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం
- సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** సహకార బ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలందరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. ూకల్లూరుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేంసూరులో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ఖమ్మం-- అశ్వారావుపేట పాత రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఎగ్జిట్, ఇతర మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు కొనసాగు తున్నాయని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబడి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం.సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం.అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ ఎం. మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులున్నారు.

## నామాలపాడు ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఏకలవ్య పాఠశాలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు.

ఈ సందర్భంగా బాత్రూమ్‌లలో తగిన నీటి సరఫరా లేకపోవడంపై పాఠశాల సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని సూచించారు.

అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్య, వసతి, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ రూమ్‌లో జ్వరంతో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.

పాఠశాలలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తక్షణమే నూతన బోరు ఏర్పాటు చేయాలని ఏటూరునాగారం పీవోతో ఫోన్‌లో మాట్లాడి





అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నామాలపాడు సర్పంచ్ దీప ప్రకాష్, కొత్తపేట సర్పంచ్ భుక్యా ప్రవీణ్ నాయక్, నాయకులు సీతారాం రెడ్డి, గోపాల్, యల్లబోయిన జంపన్న, రాందాస్, బొడా సాయి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు
- రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ

**గణపురం, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** రైతుల ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకుని మరింత బలోపేతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు. సోమవారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కార్యాలయంలో నిర్వహించిన సహకార సంఘాల వారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ అవసరాలను అందించడంలో సహకార



సంఘాల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హ రైతుకు చేరేలా సహకార సంఘాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతులు కూడా సంఘాలపై విశ్వాసం ఉంచి వాటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం సహకార సంఘం సభ్యులు, రైతులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సాగు రుణాలు, పంటల సాగు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన అంశాలపై రైతులు చేసిన వినతులను శ్రద్ధగా విన్న ఆయన, సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వాలియా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యానారాయణ రెడ్డి, సర్పంచ్ కావటి రజిత రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సహకార సంఘం ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

ఆత్మకూరు, జూన్ 29(పీపుల్స్ డైరీ): ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జెడ్పీహెచ్ఎస్ ఆత్మకూర్ పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్బు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ

ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పి ఆర్ సి సాధన కోసం సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు పిఆర్టియు ఎల్లప్పుడూ



అండగా ఉంటుందని చెప్పారు. పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు సంఘ సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సేవా భద్రత కోసం నిరంతరం పోరాడుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఐక్యతే అన్ని సమస్యలకు పరిష్కార మార్గమని తెలిపారు. ఉపాధ్యాయుల అభివృద్ధి, సంక్షేమం, గౌరవం కోసం పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నిరంతరం సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, పి ఆర్ టి యు పత్రిక సబ్ ఎడిటర్ ఎడ్ల ఉపేందర్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మెర సోమయ్య, ఐ ఏ టి హెచ్ ఏ రాజు, పి ఆర్ టి యు మండల అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల నిర్మల కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

- నాలుగేళ్లుగా చైర్మన్‌గా సేవలందిస్తున్న పసుమర్తి రామభద్రం
- ప్రతి పౌర్ణమికి సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహిస్తానని ప్రకటన



**దమ్మపేట , జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** దమ్మపేట స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గత నాలుగు సంవత్సరాలుగా దేవాలయ చైర్మన్‌గా సేవలందిస్తున్న పసుమర్తి రామభద్రం ఆలయ అభివృద్ధి, పూజా కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహణలో ముందుండి కృషి చేస్తున్నారని భక్తులు పేర్కొన్నారు. దేవాలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి స్వయంగా బాధ్యత తీసుకుని నిర్వహించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా రామభద్రం మాట్లాడుతూ, ప్రతి నెల పౌర్ణమి రోజున తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించాలనుకునే దాతలకు కూడా అవకాశం కల్పిస్తామని చెప్పారు. "ఎవరికి తోచినంత వారు విరాళాలు అందించవచ్చు. దాతలు ఇచ్చిన విరాళాల తర్వాత ఎంత ఖర్చు వచ్చినా మిగిలిన మొత్తాన్ని నేనే భరిస్తాను" అని ఆయన తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులకు సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని రామభద్రం పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చైర్మన్ రామభద్రం సేవా తత్వాన్ని అభినందిస్తూ, దేవాలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు.



## 4వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందికి అధునాతన రెస్క్యూ పరికరాలను అందజేసిన హన్మకొండ కలెక్టర్





**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** 4వ బెటాలియన్‌లో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఎస్డిఆర్ఎఫ్ బృందంకి ప్రకృతి విపత్తులు సంభవించినపుడు త్వరితగతిన ఆ ప్రదేశానికి చేరుకుని బాధితులకు సహాయం చేయడానికై జిల్లా ఎస్డిఎమ్ఎ నిధులతో కొనుగోలు చేసిన అధునాతన రెస్క్యూ పరికరాలను అందించడం జరిగింది. ముందుగా 4వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,ఐఎఎస్ కి పూలగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. తర్వాత కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,ఐఎఎస్ గౌరవ వందనం స్వీకరించారు. దీనిలో భాగంగా కలెక్టర్ 4వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది ఉపయోగించే అధునాతన రెస్క్యూ పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. 2025 ముంతా తుఫాన్ సమయంలో హన్మకొండలో 4వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది చేసిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్స్ ఈ.వీరన్న,జె.రాజేందర్,ఎస్డిఆర్ఎఫ్ ఆర్ఐ రవి,ఆర్ఐలు కార్తీక్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,ఎస్డిఆర్ఎఫ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రగూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



**నల్లబెల్లి, జూన్ 29: పీపుల్స్ డైరీ :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో, నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన తూముల రవి - మంజుల నిర్మించుకున్న నూతన 'ఇందిరమ్మ ఇల్లు' గృహప్రవేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ చరణ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డితో కలిసి గృహ యజమానులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కందుల లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బైకని శివకోటి, మాజీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, క్లస్టర్ ఇంచార్జ్ మామిళ్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కల బాలరాజు, మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, చీూఖ× డివిజన్ అధ్యక్షుడు బేతి భరత్, యూత్ అధ్యక్షులు వక్కల అయ్యప్ప, ఉపాధ్యక్షులు సందేసరి బాలరాజు, మొద్దు చిరంజీవి, మండల గాజ సెల్ ఉపాధ్యక్షులు గంధం కుమార్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు లకీడే శివాజీ, గాదె కర్ణాకర్, ఈర్ల సంధ్య అనిల్, నాన్నబోయిన రవి, ఎలకపల్లి చింటు, పార్టీ సీనియర్లు రఘుసాల హనుమంత్, వక్కల రమేష్, అంబారగొండ రాజు, వక్కల శివ కుమార్, బయ్య కుమార్, వక్కల కృష్ణస్వామి, వక్కల రమేష్ (డాన్), వక్కల సమ్మయ్య మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## ఆర్ఎస్పి భద్రత తగ్గించడం సరైనది కాదు



**చిట్యాల, జూన్ 29(పీపుల్స్ డైరీ) :** మాజీ ఐపీఎస్ అధికారి రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు అని అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం నుండి చట్ట విరుద్ధంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క సెక్యూరిటీని తగ్గించడం బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తిరిగి వెనక్కి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించడమే అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నందుకే ఆర్ఎస్పీ భద్రతను తగ్గించడం కక్ష సాధింపు చర్య లో బాగమే అన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచించి ఇంతకుముందున్న భద్రత కంటే ఎక్కువ భద్రతను కల్పించాలని బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తిరిగి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## 37 ఏళ్ల సేవకు వీడ్కోలు పలికిన ఉపాధ్యాయుడు బందెల రాజు

**డీఈఓ చేతుల మీదుగా ఘన సన్మానం -**



**కేసముద్రం జూన్ 29 (పీపుల్స్ డైరి )** 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా సేవలందించి వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన బందెల రాజు పదవీ విరమణ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. కేసముద్రం లో ని రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగిన ఈ సభకు జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా వేదికపైకి వచ్చి బందెల రాజుకు శాలువా కప్పి, పూలదండ వేసి సత్కరించారు. రాజుతో పాటు అతని భార్యను కూడా ఘనంగా గౌరవించారు.

**37 ఏళ్ల ప్రయాణం :** 1989లో ఉద్యోగంలో చేరిన రాజు, బడి సహాయకుడిగా 37 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. "ఇతని బడిలో చదివితే పిల్లలు తప్పకుండా బాగుపడతారు" అనే పేరు తెచ్చుకున్నాడు. "బందెల రాజు లాంటి ఉపాధ్యాయులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం. సమయపాలన, నిబద్ధత, విద్యార్థుల పట్ల అంకితభావం ఇతని నుంచి అందరూ నేర్చుకోవాలి అని డీఈఓ కొనియాడారు. పెన్షన్ తీసుకుంటూ ఇంట్లో కూర్చోను. పేద పిల్లలకు ఉచితంగా పాఠాలు చెబుతా. నా జీతంతో కొందరికి పుస్తకాలు కొనిస్తా" అని రాజు చెప్పగానే సభలో చప్పట్లు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు బడుల పెద్దలు, పాత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలి

**-ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు మాలమహానాడు నాయకుల వినతి**



**భద్రాద్రికొత్తగూడెం, జూన్ 29 (పీపుల్స్ డైరీ) :** సోమవారం రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని కోరుతూ మాలమహానాడు నాయకులు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రోస్టర్ విధానం కారణంగా మాల, మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఎస్సీ వర్గీకరణ అమలు నేపథ్యంలో మాలలకు కలుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మాలమహానాడు నాయకులు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుత రోస్టర్ విధానం అమలుతో మాల, మాల ఉపకులాలకు ఉద్యోగాలు, పదోన్నతులు, ఇతర అవకాశాలలో తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఇంచార్జ్ దామాల సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలరాజ్, కార్యదర్శి భయ్యన వీరబాబు, వరద సాయికుమార్ తదితరులున్నారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు





**ఆత్మకూర్, జూన్ 29(పీపుల్స్ డైరీ):** మండలంలో నీరుకుల్ల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మేళ తాళాలతో వేద బ్రాహ్మణులతో భజన భక్తుల పాటలతో, భక్తుల కోలాహలం తో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు వేణుగోపాలస్వామి, బాబు, వద్దేవరం సాయి చరణ్ వేద మంత్రోచ్చారణల తో కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. స్వామి కళ్యాణం అనంతరం దేవాలయ ప్రధాన పూజారి అయిన వద్దేవరం వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సొసైటి మాజీ చైర్మన్ కడారి రఘునాథ రావు,ఆలయ కమిటీ చైర్మన్ జలగం నర్సింగరావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు బుచ్చన్న, చెన్న కేశవ్ స్వామి ఆలయ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు , సిద్ధలింగ ఆలయ చైర్మన్ ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీ టీ సి,మానగాని శంకర్, సూరం రాధ, అంకతి రాజ్ కుమార్, కాగితపు రాజు,పెనుగొండ కైలాసం,తదితరులు పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.

**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com